
అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :262 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 31 - మార్చి - 2026

## పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు



రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు.

"రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు మీరు అందిస్తున్న సహకారం అభినందనీయం.

అమరావతి : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. మిగతా..2లో

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ



టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని

భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆదివారం ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది.

తిరుమల కొండపై భక్తుల రద్దీ కాస్త తగ్గింది. సోమవారం కావడంతో భక్తుల తాకిడి సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుతం 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఆదివారం (మార్చి 29) నాడు మొత్తం 80,774 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. మిగతా..2లో

## అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపాలంటూ అసెంబ్లీలో తీర్మానం..




- అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపేలా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేసింది.
- ఈ తీర్మానాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు.
- మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల దాదాపు 4 వేల మంది మరణించారని ఉపముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్: అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపేలా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. మధ్యప్రాచ్యంలో

## కేసీఆర్ ను గృహ నిర్బంధం చేశారనేది
# నా అనుమానం

- దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని, తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.
- మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు.
- నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ భావిస్తున్నారని... కానీ, ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారేమో అనేది తన అనుమానం అని అన్నారు. రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసిందని... అలాగే కేసీఆర్ ఉండటం వల్ల తనకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. మిగతా..2లో

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- మిలియన్ మార్చ్' సందర్భంగా నమోదైన పాత కేసుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.
- దశాబ్ద కాలం గడిచినా ఈ కేసుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిని తక్షణమే కొట్టివేయాలని వారు న్యాయస్థానాన్ని కోరారు.




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్' సందర్భంగా నమోదైన పాత కేసుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారణ జరిపింది. 2011లో ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తాము శాంతియుతంగా నిరసన తెలిపామని, అయితే అప్పటి ప్రభుత్వం

## బీజేపీ, ఎల్‌డీఎఫ్ కుమ్మక్కు వల్లే శబరిమలపై మోదీ మౌనం




- ఎన్నికల్లో కలిసొచ్చే మతపరమైన అంశాలపైనే ప్రధాని మాట్లాడుతారు
- శబరిమలలో ఏం జరిగిందో మోదీ మర్చిపోయారు- అయ్యప్ప ఆలయం బంగారం స్థానంలో ఇత్తడిని పెట్టారు- ఎల్‌డీఎఫ్‌తో రహస్య అవగాహన వల్లే మౌనం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

ఢిల్లీ : ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించే మాట్లాడే ప్రధాని మోదీ, పాలక్కడ్ ఎన్నికల ప్రసంగంలో శబరిమల అంశంపై మౌనం వహించడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## సైనికులకు న్యాయం
# సులభంగా అందాలి

- వాళ్లు రెండు యుద్ధాలు చేసే పరిస్థితి తీసుకురావద్దు: సీజేఐ
- కేంద్రపాలిత ప్రాంతం లేహ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- ఈ క్రమంలో దేశ సైనికుల గురించి కీలక వ్యాఖ్యలు
- సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయం కల్పించాలన్న సీజేఐ




ఢిల్లీ : దేశ సైనికుల గురించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనికులను వారి చట్టపరమైన హక్కుల కోసం సరిహద్దుల్లో ఒకటి, స్వదేశంలో మరొకటి, ఇలా ఒకేసారి రెండు యుద్ధాలు చేసేలా దేశం బలవంతం చేయకూడదని అన్నారు. సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయం కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రపాలిత ప్రాంతం లేహ్ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థకు, సాయుధ దళాలకు మధ్య ఉన్న పరస్పర సహకార సంబంధాన్ని సీజేఐ సూర్యకాంత్ ప్రముఖంగా ప్రస్తావించారు.

## అసోంలో ఒకప్పుడు అస్థిరత, అశాంతి
## గత దశాబ్ద కాలంలో అన్నీ మారిపోయాయ్

- అసోంలో బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడిన మోదీ
- కాంగ్రెస్ దుష్పరిపాలన గురించి తొలిసారి ఓటు వేస్తున్న వారికి తెలియజేయాలని వెల్లడి



ఢిల్లీ : అసోంలో ఒకప్పుడు దీర్ఘకాలం అస్థిరత, అశాంతి నెలకొన్నప్పటికీ, గత దశాబ్దంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నించిందని తెలిపారు. ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న అసోంలో 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్ సంవాద్' కార్యక్రమంలో భాగంగా బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

### 'రాష్ట్ర అభివృద్ధికి శాంతి పునాది'

గతంలో హింసతో అల్లకల్లోలమైన అసోం ఇప్పుడు నూతన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందనిగ మిగతా..2లో

## అమరావతిని రాజధానిగా ఒప్పుకుంటున్నారా?..

వైసీపీకి హోంమంత్రి సూటి ప్రశ్న




- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని హోం మంత్రి అనిత విమర్శించారు.
- వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టి చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు.

## 2029కి అందరికీ ఇళ్లు
# 21 నెలల్లోనే రెండోసారి పంపిణీ

- తిరుపతి జిల్లాలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేత
- పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి




అమరావతి: ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ 2029 నాటికి ఇల్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలనేదే కూటమి సర్కార్ సంకల్పమని తెలిపారు. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరులో టిడ్కో గృహాల గృహ ప్రవేశ కార్యక్రమంలో సీఎం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించారు. టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన పార్కు, వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో 2 లక్షల 50 వేల 893 గృహాలను ప్రభుత్వం అందించింది. జీ+3 విధానంతో సకల హంగులు, పూర్తి నాణ్యతతో మిగతా..2లో

## ఎయిర్‌పోర్టుల్లో చౌక ధరలకే ఫుడ్..
## రూ.10కే టీ, రూ.20కే స్నాక్స్

- దేశంలోని మరో 11 విమానాశ్రయాల్లో ఈ కేఫ్‌లను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు.
- విమానాశ్రయాల్లో అధిక ధరలకు చెక్ పెడుతూ, ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అత్యంత చౌక ధరలకే అందించేందుకు ఏర్పాటు



అమరావతి : విమాన ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. విమానాశ్రయాల్లో అధిక ధరలకు చెక్ పెడుతూ, ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అత్యంత చౌక ధరలకే అందించేందుకు ఏర్పాటు చేసిన "ఉడాన్ యాత్రి కేఫ్"ల సేవలను మరింత విస్తరించింది. తాజాగా దేశంలోని మరో 11 విమానాశ్రయాల్లో ఈ కేఫ్‌లను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కేఫ్‌లలో టీ, కాఫీ, సమోసా, వాటర్ బాటిల్ వంటివి కేవలం రూ.10 నుంచే లభించనున్నాయి. రాజ్‌కోట్ విమానాశ్రయం నుంచి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అమరావతిని రాజధానిగా ఒప్పుకుంటున్నారా?..

విజయనగరం, మార్చి 30: ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ఎయిర్‌పోర్టుల్లో చౌక ధరలకే ఫుడ్..

## రూ.10కే టీ, రూ.20కే స్నాక్స్

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి, ఈ కేఫ్‌లతో పాటు దేశవ్యాప్తంగా 57 విమానాశ్రయాల్లో ప్రయాణికులకు ఉపయోగపడే పలు ఇతర సౌకర్యాలను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. కొత్తగా ప్రారంభించిన ఉడాన్ యాత్రి కేఫ్‌లలో లక్నో, పాట్నా, రాజ్‌కోట్, జమ్మూ, శ్రీనగర్, జైపూర్, ఇండోర్ వంటి కీలక విమానాశ్రయాలు ఉన్నాయి. వీటితో పాటు డిజి యాత్ర, ఉచిత వైఫై సేవలు, ప్రయాణికుల కోసం ఉచిత గ్రంథాలయం 'ఫ్లైబ్రరీ', పిల్లల కోసం ప్రత్యేకంగా 'కిడ్స్ జోన్' వంటి సౌకర్యాలను కూడా ప్రారంభించారు. స్థానిక స్వయం సహాయక బృందాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు 'అవ్సార్' ఔట్‌లెట్లను కూడా తెరిచారు.

### అందుబాటు ధరలు.. స్థానిక రుచులు

ఈ ఉడాన్ యాత్రి కేఫ్‌లలో ధరలు చాలా అందుబాటులో ఉంటాయి. సాధారణంగా టీ రూ.10, వాటర్ బాటిల్ రూ.10, కాఫీ రూ.20, స్నాక్ రూ.20, స్వీట్ ఆఫ్ ది డే రూ.20కి లభిస్తుంది. ఈ కేఫ్‌ల మెనూలో మరో ప్రత్యేకత ఏమిటంటే, ఆయా ప్రాంతాల స్థానిక రుచులకు ప్రాధాన్యత ఇవ్వడం. ఉదాహరణకు పుణె ఎయిర్‌పోర్టులో వడా పావ్, చెన్నైలో వడై, కోయంబత్తూరులో మెధు వడ వంటివి అందిస్తున్నారు. అయితే, దాదాపు అన్ని కేఫ్‌లలో సమోసా కామన్‌గా లభిస్తోంది. ఇప్పటికే కోల్‌కతా, చెన్నై, పుణె, విజయవాడ, ఇటానగర్, భువనేశ్వర్, సూరత్, అహ్మదాబాద్, ముంబై, మంగళూరు, తిరువనంతపురం, కోయంబత్తూరు విమానాశ్రయాల్లో ఈ కేఫ్‌లు విజయవంతంగా నడుస్తున్నాయి. తాజాగా మరో 11 చోట్ల వీటిని ప్రారంభించడంతో ప్రయాణికులపై భారం తగ్గనుంది.

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై

## ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

రాజకీయ కారణాలతో తమపై అక్రమ కేసులు నమోదు చేసిందని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. దశాబ్ద కాలం గడిచినా ఈ కేసుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిని తక్షణమే కొట్టివేయాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై పూర్తి వివరాలతో కూడిన 'కౌంటర్' దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత పోలీసు అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అప్పటి ఘటనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ వివరాలు, ప్రస్తుత కేసు స్థితిగతులను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఏప్రిల్ 9కి వాయిదా వేసింది.

## కేసీఆర్ ను గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం

నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అవి అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా భౌగోళికంగా గ్యాప్ అలాగే ఉంటుందని, ఈ విషయంలో తెలంగాణను తెలివిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీట్ల పెంపు విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అన్నారు. కేంద్రానికి కేవలం ఐదు ఉత్తరాది రాష్ట్రాల సీట్లు సరిపోతాయని, అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీట్ల పెంపులో ఈ వ్యత్యాసం కొనసాగితే భవిష్యత్తులో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలకు రాజకీయంగా అవకాశాలు ఉండవని, దేశంలో నియంత పోకడలు పెరుగుతాయని సెటైర్లు వేశారు.

## అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్

## యుద్ధాన్ని ఆపాలంటూ అసెంబ్లీలో తీర్మానం..

యుద్ధం వల్ల దాదాపు 4 వేల మంది మరణించారని ఉపముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావం ఆసియా దేశాలపై తీవ్రంగా పడుతోందని.. ఆర్థిక విధ్వంసం జరుగుతోందని తెలిపారు. యుద్ధ ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉందని భట్టి పేర్కొన్నారు. ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలు ఆగకపోతే ప్రపంచ దేశాల భవిష్యత్తు మరింత ఆందోళనకరంగా మారొచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఇప్పుడు ఆగకపోతే మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఖండిస్తున్నామని.. ఆయా దేశాల మధ్య శాంతి పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. యుద్ధాన్ని ఆపే దిశగా భారత ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు భట్టి విక్రమార్క.

## పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు

## తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందిస్తూ., "రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు మీరు అందిస్తున్న సహకారం అభినందనీయం. నాకున్న అనుభవానికి తోడుగా, ఉత్తమ ఆకాంక్షలు, ఆదర్శాలు కలిగిన మీ వంటి ప్రజానేతలు కలిసివస్తే రాష్ట్రానికి, దేశానికి ఎంతటి మేలు జరుగుతుందో గత 20 నెలల పాలన ఒక నిదర్శనం" అని పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఏర్పడిన తమ కూటమి ఐక్యతా స్ఫూర్తి ఇలాగే పదికాలాల పాటు కొనసాగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో పవన్ కల్యాణ్ వంటి నేతల పాత్ర కీలకమని, ఆయన తోడ్పాటుతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళతామని చంద్రబాబు తన సందేశంలో స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య ఉన్న సమన్వయం రాష్ట్రానికి శుభపరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

వీరిలో 27,447 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆదివారం ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది. సాధారణంగా వారాంతాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండి, కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోతుంటాయి. అయితే, వారాంతం ముగియడంతో ప్రస్తుతం రద్దీ కాస్త అదుపులో ఉంది. భక్తులు తక్కువ సమయంలోనే దర్శనం చేసుకుంటున్నారు.

## ఆ చారిత్రక తప్పిదం ప్రభుత్వం చేయొద్దు..

## మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి ఫైర్




ప్రత్యే రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమంపై శాసన మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి తన వాయిస్ వినిపించారు. ప్రభుత్వంపై ఉన్న బాధ్యతను గుర్తు చేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇవాళ ఆమె సభలో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కానీ, మంత్రులు కానీ ఉండేవారా అని ప్రశ్నించారు. పదవుల కంటే ముందు వారి త్యాగాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలతో పాటు వివిధ సందర్భాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తప్పనిసరిగా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

### చారిత్రక తప్పిదం చేయవద్దు..

ఉద్యమకారులను ఆదుకోవడమనేది ప్రభుత్వ తప్పనిసరి బాధ్యత అని విజయశాంతి అన్నారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా నిర్వర్తిస్తే అది చరిత్రగా నిలుస్తుంది.. లేని పక్షంలో వారిని నిర్లక్ష్యం చేస్తే మాత్రం అది చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందని విజయశాంతి ప్రభుత్వానికి సూచించారు.

# 2029కి అందరికీ ఇళ్లు - 21 నెలల్లోనే రెండోసారి పంపిణీ

మొదటి పేజి తరువాయి

ఈ ఇళ్లను నిర్మించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, అనగాని, పార్థసారథి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 2.50 లక్షల మంది గృహప్రవేశాలు జరుగుతున్నాయంటే చరిత్ర అని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇది రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని వెల్లడించారు. పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. 2029 వరకు ఇళ్లు లేని వారి ఇల్లు నిర్మించి ఇస్తామని తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. మొత్తం డిసెంబర్‌లోపు 10 లక్షల ఇళ్లు పేదలకు కట్టించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### 2029కి అందరికీ ఇళ్లు - 21 నెలల్లోనే రెండోసారి పంపిణీ: సీఎం చంద్రబాబు

"రూ.174 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తాం. గత ప్రభుత్వ




నేతలు అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులు దుర్వినియోగం చేశారు. అలానే గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం యత్నించింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. చరిత్రలో వైఎస్సార్‌సీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదు. వీళ్లైతే మంచి చేయాలి విధ్వంసం పనికిరాదు. నాలుగోసారి సీఎంగా పని చేస్తున్నానంటే ఇది ప్రజాభిమానం. ప్రజలను కించపరిచేలా దుష్ప్రచారాలు చేస్తే సహించం."– చంద్రబాబు, ముఖ్యమంత్రి ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం: కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని అలానే స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా పోలవరాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. అనకాపల్లిలో స్టీల్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని దాని ద్వారా లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతామని సీఎం చంద్రబాబు అన్నారు. సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని అలానే సాంకేతికత ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అమరావతి రాజధానిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపామని చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుడుతున్నానని బాగా పనిచేసిన అధికారిని అభినందిస్తానని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లోనే అడుగుతానని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

# సైనికులకు న్యాయం సులభంగా అందాలి

మొదటి పేజి తరువాయి

న్యాయస్థానాలు రాజ్యాంగ విలువలను కాపాడుతుండగా, ఆ ఆదర్శాలు నిలబడటానికి అవసరమైన పరిస్థితులను సైనికులే సృష్టిస్తారని పేర్కొన్నారు. అలాగే 1962 నాటి రెజాంగ్ లా యుద్ధాన్ని సైతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తావించారు. మేజర్ శైతాన్ సింగ్ భాటి, 13 కుమావోన్ రెజిమెంట్‌కు చెందిన చార్లీ కంపెనీలోని 114 మంది సైనికుల త్యాగాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. "రాజ్యాంగం హక్కులు, గౌరవం, సమానత్వం, న్యాయం గురించి మాట్లాడినప్పటికీ, దేశ ప్రజల కోసం ఆ వాగ్దానాలు నిలబడగలిగే పరిస్థితులను కల్పించిన పూర్తి ఘనత సైనికులకే దక్కుతుంది. ఒక దేశం తన సార్వభౌమత్వాన్ని, స్థిరత్వాన్ని, శాంతిని కాపాడుకోలేకపోతే, ఆ దేశం స్వేచ్ఛ, న్యాయం గురించి అర్థవంతంగా మాట్లాడలేదు. సైనికుల భూ వివాదాన్ని కూడా ఎదుర్కోవచ్చు. ఒక మాజీ సైనికుడు సర్వీసు లేదా సంక్షేమ హక్కుల కోసం ఇబ్బందులు పడొచ్చు. ఒక కుటుంబం పింఛనుకు సంబంధించిన జాప్యాలు, గృహ సమస్యలు, వైవాహిక కలహాలు సంబంధిత వ్యవహారాల్లో అధికార యంత్రాంగం ఉదాసీనతతో వ్యవహరించొచ్చు. దేశం తన సైనికులను ఒకేసారి రెండు యుద్ధాలు చేసే స్థితిలో ఎన్నడూ ఉంచకూడదు. చట్టం సైనికుడి వద్దకే వెళ్లాలి. ఎందుకంటే సైనికుడు ఎల్లప్పుడూ చట్టం వద్దకు వెళ్లలేడు. సైనికులకు న్యాయం సులభంగా అందాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

### 'దేశాన్ని కాపాడేవారికి న్యాయ సహాయం అందించాలి'

ఇది కేవలం సైనికుల సానుభూతికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, ఒక రాజ్యాంగ విధి అని సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రతను కాపాడే వారికి ప్రభుత్వ సంస్థలు సకాలంలో న్యాయ సహాయం అందించాలని పేర్కొన్నారు. అలా చేయలేకపోతే ప్రభుత్వ సంస్థలు తమ నైతిక, రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనట్లేనని అభిప్రాయపడ్డారు. తాను నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక అధిపతిగా ఉన్నప్పుడు రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, పారామిలిటరీ దళాలు, సీఏపీఎఫ్ సభ్యులకు ఉచిత న్యాయ సహాయం, తోడ్పాటు, మద్దతు సేవలను అందించడానికి ప్రారంభించిన 'వీర్ పరివార్ సహాయ యోజన'ను ఈ సందర్భంగా సీజేఐ ప్రస్తావించారు. నల్సా కార్యనిర్వాహక ఛైర్మన్‌గా తాను ఉన్నప్పుడు సాయుధ దళాల కోసం ఈ పథకాన్ని రూపొందించి, అమలు చేయడం తన కెరీర్‌లోని గొప్ప ఘట్టాలలో ఒకటని అన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 14,929 మంది లబ్ధిదారులకు సహాయం అందించామని, 34 రాజ్య సైనిక్



బోర్డులు, 404 జిల్లా సైనిక్ బోర్డులతో సహా 438 న్యాయ సేవల క్లినిక్‌లను కార్యాచరణలోకి తెచ్చామని వెల్లడించారు. 'వీర్ పరివార్ సహాయ యోజన' కింద సేవలందించేందుకు విశ్వాసం, సానుభూతి సంస్కృతిని పెంపొందించేందుకు రక్షణ రంగ నేపథ్యం ఉన్న 378 మందితో సహా మొత్తం 1,123 మంది సిబ్బందిని నియమించినట్లు సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. ఈ పథకం కింద ఆస్తి వివాదాలు, పెన్షన్ ఆలస్యం మొదలుకొని వైవాహిక కలహాలు, పాఠశాల ప్రవేశాల వరకు పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. సైనికులు సరిహద్దుల్లో ఉండి దేశాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. ఃకుల ప్రయోజనాలన్నింటినీ పట్టుదలతో కాపాడటం దేశ సంస్థల కర్తవ్యమని అభిప్రాయపడ్డారు.

# అసోంలో ఒకప్పుడు అస్థిరత, అశాంతి– గత దశాబ్ద కాలంలో అన్నీ మారిపోయాయ్

మొదటి పేజి తరువాయి

బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం శాంతి స్థాపన కోసం కృషి చేయడంతో పరిస్థితులు మారాయని పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో వివిధ సంస్థలతో 12 శాంతి ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. ఒక రాష్ట్ర అభివృద్ధికి శాంతి అత్యవసరమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. గత పదేళ్లలో నిజాయితీగా అమలు చేసిన శాంతి ఒప్పందాల వల్ల అసోంలో స్థిరత్వం నెలకొన్నట్లు చెప్పారు. యువత భవిష్యత్తు భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పై విమర్శలు

మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం వార్తల్లో నిలిచేందుకు ఒప్పందాలు చేసేవని మోదీ విమర్శించారు. ఆ ఒప్పందాలు కాగితాలకే పరిమితమయ్యాయని, యువతను నిరాశలోకి నెట్టాయని అన్నారు. బోడో సమస్య సహా అనేక అంశాల్లో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తిరుగుబాటుదారులు, విద్యార్థి సంఘాలతో చేసుకున్న ఏ ఒప్పందమూ ఫలించలేదని విమర్శించారు.

### మొదటిసారి ఓటర్లకు పిలుపు

మొదటిసారి ఓటు వేయనున్న యువతకు గత కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలన గురించి గుర్తు చేయాలని పార్టీ కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచించారు. చిన్న తప్పిదం కూడా రాష్ట్రాన్ని మళ్లీ వెనక్కి నెడుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఏఐ రూపొందించిన వీడియోలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే అసోంలో ఈసారి కూడా హ్యాట్రిక్ విజయం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

### బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతించింది కాంగ్రెస్ : నితిన్ నబీన్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశీయులను అసోంలోకి అక్రమంగా ప్రవేశించేందుకు సహకరించిందని బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో అక్రమ వలసలను నియంత్రించలేదని, దీంతో బంగ్లాదేశీ చొరబాటుదారులు అసోంలోకి పెద్ద ఎత్తున ప్రవేశించారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితిని మార్చి అక్రమ వలసదారులకు నిష్క్రమణ చూపిస్తున్నామని తెలిపారు. మోరిగావ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.

### రాహుల్ గాంధీపై నబీన్ విమర్శలు

సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై కూడా నితిన్ నబీన్ విమర్శలు గుప్పించారు. దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అసోం సంప్రదాయ కండువా గమోచాను ధరించలేదని, ఇది రాష్ట్ర ప్రజల భావాలను దెబ్బతీసిందని అన్నారు. అదే సమయంలో మసీదులకు వెళ్లినప్పుడు టోపీ ధరిస్తారని ఆరోపించారు.

### 'బీజేపీ పాలనలో అభివృద్ధి'

గత పది సంవత్సరాల్లో బీజేపీ పాలనలో అసోంలో భారీ అభివృద్ధి జరిగిందని నబీన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో తీవ్రవాదం, హింస, పెట్టుబడిదారుల వెనుదిగడం, యువత నిరాశ వంటి సమస్యలు ఉండేవని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ప్రజలు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### ఏప్రిల్ 9న అసోం అసెంబ్లీ ఎన్నికలు

అసోంలో 126 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. 2016 నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అక్కడ అధికారంలో ఉంది. హ్యాట్రిక్ కోసం బీజేపీ ప్రయత్నిస్తుండగా, ఈసారి అసోంలో అధికారాన్ని చేపట్టాలని కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది.

# బీజేపీ, ఎల్‌డీఎఫ్ కుమ్మక్కు వల్లే శబరిమలపై మోదీ మౌనం

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమి కలిసి పనిచేస్తున్నందు వల్లే ఇలా జరిగిందని ఆయన ఆరోపించారు. మతం కంటే రాజకీయాలకు ప్రాధాన్యతను ఇచ్చినందు వల్లే, శబరిమల అంశాన్ని ప్రసంగంలో మోదీ ప్రస్తావించలేదన్నారు. శబరిమలలో ఏం జరిగిందో మర్చిపోయినట్లుగా మోదీ వ్యవహరించారని రాహుల్ విమర్శించారు. అధికార వామపక్ష కూటమి నేతలు అయ్యప్ప ఆలయం బంగారాన్ని స్వాహా చేసి దాని స్థానంలో ఇత్తడిని పెట్టారనే విషయాన్ని ప్రధాని మర్చిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. అయ్యప్ప ఆలయానికి నెలవైన పాలక్కడ్ జిల్లాకు వచ్చినప్పుడు శబరిమల గురించి మాట్లాడకపోవడం సరికాదన్నారు. యూడీఎఫ్ కూటమి అధికారంలోకి వస్తే అయ్యప్ప ఆలయంలో జరిగిన అక్రమాలతో సంబంధమున్న వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం కేరళలోని పథనంతిట్ట జిల్లా అడూర్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ రహస్య హస్తం

"ఈసారి కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ – సీపీఎంలతో కూడిన ద్వయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటోంది. ఈదఫా బీజేపీ పూర్తి మద్దతును కలిగిన వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమితో మేం పోరాడుతున్నాం. ఒక వైపు కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఉంది. మరోవైపు సీపీఎం – బీజేపీల ద్వయం ఉంది. ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ రహస్య హస్తం దాగి ఉంది. సాధారణంగా రహస్య హస్తం లాంటి కాన్సెప్ట్‌లను మార్కెట్లతో ముడిపడిన ఆర్థికవేత్తలు వినియోగిస్తుంటారు. కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి రాకూడదని బీజేపీ కోరుకుంటోంది. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీకి సవాల్ విసురుతున్న ఏకైక రాజకీయ శక్తి కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లతో మేం సైద్ధాంతికంగా పోరాడుతున్నాం. ఎల్‌డీఎఫ్ లాంటి కూటమి కేరళలో అధికారంలో ఉన్నా, తమ నియంత్రణలోనే పని చేస్తుందని బీజేపీ భావిస్తోంది. బీజేపీ నియంత్రణలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఉన్నందు వల్లే సీఎం పినరయి విజయన్‌పై ఒక్క కేసూ నమోదు కాలేదు. బీజేపీపై సీఎం పినరయి విజయన్ పల్లెత్తు మాట కూడా అనలేదు. బీజేపీ– ఎల్‌డీఎఫ్ కుమ్మక్కుకు ఇవే నిదర్శనాలు" అని రాహుల్ గాంధీ తెలిపారు.

కేరళ సీఎంను ఎందుకు టార్గెట్ చేయడం లేదు?

"కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ దేశంలోని విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడినా దర్యాప్తు సంస్థల ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోంది. అందుకే నాపైనా 36 కేసులను నమోదు చేశారు. నన్ను కంటిన్యూగా 55 గంటల పాటు ప్రశ్నించారు. కానీ కేరళలోని వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమి అధినాయకత్వంపై అలాంటి దర్యాప్తుల ఒత్తిడేం లేదు. కేరళ సీఎంను కానీ, అధికార ఎల్‌డీఎఫ్ కూటమి నేతలను కానీ కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకో టార్గెట్ చేయడం లేదు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

దేశాన్ని అదానీ, అంబానీల చేతుల్లో పెడుతున్నారు!

"నేను ఈ ప్రసంగాన్ని మొదలుపెట్టేటప్పుడే మైక్ వైపు చూశాను. ఇదిగో దానిపై మేడ్ ఇన్ చైనా అని రాసి ఉంది. ఇండియాలో తయారైంది, కేరళలో తయారైంది అని దీనిపై ఎందుకు రాసిలేదు? మేడ్ ఇన్ ఇండియా వస్తువుల తయారీ అనేది లేకుండా మనం కేరళ యువత కోసం ఉద్యోగ అవకాశాలను ఎలా క్రియేట్ చేయగలం? కేరళ భవిష్యత్తును కేవలం 1 లేదా 2 కంపెనీలే కంట్రోల్ చేస్తే, మేడిన్ ఇండియా లక్ష్యాన్ని మనం ఎలా సాకారం చేసుకోగలం? మీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రే ఈ దేశాన్ని అదానీ, అంబానీల చేతుల్లో పెడుతున్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వమే కమ్యూనిస్టు భావజాలాన్ని అణచివేస్తోంది. దీంతో అది కార్పొరేట్ ఫండెడ్ ప్రభుత్వంగా మారిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ రాజీకి వచ్చినట్టుగా, నరేంద్రమోదీతో సీఎం పినరయి విజయన్ రాజీకి వచ్చారు. అవినీతి అభియోగాల ద్వారా విజయన్‌ను మోదీ కంట్రోల్ చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ ప్రశ్నలు సంధించారు.

# తుపాన్లకు "పంట" అదరదు - "వరి" నేలరాలదు - రైతుల ప్రయోజనకారిగా ఈ వంగడం!

స్వర్ణ వరికి ప్రత్యామ్నాయం – గాలులు, వర్షాలకు తట్టుకుని నిలిచే వరి వంగడం!

ఢిల్లీ : దేశంలో పండే అతి ముఖ్యమైన పంటల్లో వరి ఒకటి. ఈ సాగులో విప్లవం కొత్త పుంతలు తొక్కుతోంది. ఇందులో భాగంగానే ప్రతికూల పరిస్థితులు తట్టుకుని అధిక దిగుబడులతో పాటు రైతుల ఆదాయాలు పెంచే కొత్త వంగడాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. కానీ కొన్నిసార్లు ఊహించని వాతావరణ పరిస్థితులు, తుపాన్ల ధాటికి పంట నేలవాలి అన్నదాతలకు కోలుకోలేని నష్టం వాటిల్లుతోంది. ఫలితంగా కర్షకులు సాగు చేయాలంటే వెనకడుగు వేసే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే తుపాన్లను తట్టుకుని దీటుగా నిలబడే సరికొత్త వంగడాన్ని శాస్త్రవేత్తలు రూపొందించి అందుబాటులోకి తెచ్చారు. దీనిని రైతులకు ఇచ్చి సాగు చేయించగా మంచి దిగుబడులు వచ్చాయి. అంతేకాక చీడపీడలను తట్టుకుని నిలబడింది. మరి అసలేంటి ఈ కొత్త రకం వంగడం? దీని ప్రత్యేకతలేంటో ఇప్పుడు తెలుసుకుందామా? ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో మార్టేరు పరిశోధన కేంద్రం పనిచేస్తుంది. అన్నదాతలకు మేలైన వరి వంగడాలు, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఇది కృషి చేస్తుంది. మార్టేరు పరిశోధన కేంద్రంలో పురుడు పోసుకున్న వంగడాలే దేశంలో 25 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 80 శాతం సాగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వరి సాగులో రైతుల ప్రయోజనకారిగా ఉండేలా తుపాన్లను తట్టుకుని దీటుగా నిలబడే ఎంటీయూ 1318 రకం వంగడాన్ని విడుదల చేశారు. ఈ మేరకు 2020లో మినీ కిట్లు ఇచ్చి అన్నదాతలతో సాగుచేయించగా మంచి ఫలితాలొచ్చాయి. ఈ రకాన్ని 2022 నుంచి అందుబాటులోకి తెచ్చారు. తుపాన్లను తట్టుకుని దీటుగా నిలబడి మంచి దిగుబడులు ఇస్తుండటంతో దీని సాగుకు కర్షకులు ఆసక్తి కనబరుస్తున్నారు. గత ఖరీఫ్‌లో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఆరు లక్షల ఎకరాల్లో ఎంటీయూ 1318 రకాన్ని పండించారు.

మొంథాను తట్టుకుని : గతేడాది వచ్చిన మొంథా తుపాను శ్రీకాకుళం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో వరిపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దాదాపు 3 లక్షలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతింది. కనీసం ఎకరాకు 15 నుంచి 20 బస్తాల దిగుబడికి నష్టం వాటిల్లింది. ఇలాంటి ప్రకృతి విపత్తులను దృష్టిలో ఉంచుకుని స్వర్ణ స్థానంలో ఇతర రకాలను అన్నదాతలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎంటీయూ 1318ని గోదావరి, కృష్ణ జిల్లాల్లో 5 లక్షల ఎకరాలకుపైగా సాగు చేశారు. మొంథా తుపాను తీవ్ర అలజడి సృష్టించినా 90 శాతం పంట పడిపోకుండా నిలబడింది. ఈ మేరకు రెండు సంవత్సరాల సగటును పరిశీలిస్తే ఎకరానికి 35 నుంచి 40 బస్తాల దిగుబడి వచ్చింది. వర్షాలకు పంట నేలవాలక పోవడంతో అన్నదాతకు ఇతర ఖర్చులు తగ్గి ఎకరాకు రూ.20,000లు ఆదా అయింది. ఎకరాకు రూ.20,000ల చొప్పున లెక్కిస్తే 5 లక్షల ఎకరాల్లో గత ఖరీఫ్‌లో రూ.1000 కోట్ల నష్టం తప్పినట్లయింది. అధిక దిగుబడులూ సాధ్యం

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం లో ప్రజల నుండి 186 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారులదే బాధ్యత అని,ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో తెలిపిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, విద్యుత్ శాఖ, భూసమస్యలు , భూ సేకరణ విభాగాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమ గల తల్లి బలుసులమ్మ

## వైయస్సార్సీపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** పట్టణ ఇలవేల్పు శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మవారిని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత మహిమగల గ్రామదేవతగా విరాజిల్లుతున్న బలుసులమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధిని కొనియాడారు. 2014లో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణి క్యాలరావు కృషితో ఆలయ నిర్మాణం జరిగిందని, అనంతరం గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో, మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ చొరవతో అమ్మవారికి వెండి తాపడం, ఉయ్యాల, రథం వంటి పనులు భారీ ఎత్తున జరిగాయని గుర్తుచేశారు. పట్టణ ప్రజలు అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారని, ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా చలివిడి పానకాలు సమర్పించడం ఇక్కడి ఆచారమని వివరించా రు. ?దాదాపు 12 ఏళ్ల విరామం తర్వాత స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో ఈ ఏడాది జాతర అత్యంత వైభవంగా జరిగిందని, ప్రజల భాగస్వామ్యం అభినందనీ యమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆలయ నిర్మాణానికి ఆది నుండి సహకరించిన మాణిక్యాలరావు కుటుంబ సభ్యులను, గత మంత్రి కొట్టు సత్యనారాయణను జాతర వేడుకల్లో సత్కరించి ఉంటే బాగుండేదని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. అలాగే విరాళాలు ఇచ్చిన దాతల వివరాలను మున్సిపల్ హోర్డింగ్‌ల ద్వారా ప్రదర్శించి ఉంటే మరింత పారదర్శకంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో కష్టపడి జాతరను విజయవంతం చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

## పొత్తూరి రామరాజు



**విజేత, (నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. గ్రామీణ , పట్టణ పరిధిలోని వివిధ వార్డుల నుండి వచ్చిన ప్రజలు నీటి సమస్యలు, రోడ్లు, పింఛన్లు, గృహాలు,భూ వివాదాలు వంటి అనేక సమస్యలను ఈ వేదిక ద్వారా వెల్లడించారు. రామరాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని పరిష్కరించడం తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వినతి పత్రాన్ని స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పై స్థాయికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కొల్లు పెద్దిరాజు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఏఎంసీ చైర్మన్ కొప్పుడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ వాతాడి ఉమామహేశ్వరరావు నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు. సంకు భాస్కర్ నాయుడు, భూపతి నరేష్ జిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రటరీ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ పెంద్ర శ్రీనివాసు జిల్లా బీసీ సెల్ నాయకులు పట్నాల జగన్ పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జక్కం కాశీ, చీకట్ల కనకదుర్గా, యలమంచిలి విజయ 22వార్డ్ పార్టీ అధ్యక్షులు పడవల సత్యనారాయణ, జట్ల నాగేశ్వరావు. కార్యకర్తలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ తోనే రాష్ట్ర ప్రగతి





**విజేత, (నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో, పేదల సంక్షేమమే ధ్యేయంగా స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. రాష్ట్ర ప్రగతి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, గత 44 ఏళ్లుగా ప్రజా సేవలో అలుపెరుగని పోరాటం చేస్తూ కోట్లాది మంది ఆశలకు ఈ పార్టీ ప్రతిరూపంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కార్యాలయంలో ఎల్సీడీ ప్రొజెక్టర్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి సందేశాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలోని సీనియర్ నాయకులను పొత్తూరి రామరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి బాబ్జితో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి

## రోగాల బారిన పడుతున్న వికారాబాద్ ప్రాంత ప్రజలు

## పొగతో ఊపిరి తీసుకోలేకపోతున్న జనాలు

## కలెక్టర్, స్పీకర్ చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ ను తొలగించాలంటున్న వికారాబాద్ ప్రాంత వాసులు





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ గోధుమ గూడ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని వికారాబాద్ ప్రాంత వాసులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ వలన వస్తున్న పొగతో వికారాబాద్ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పొగ పీల్చుకోవడంతో హస్తమా బారిన పడే అవకాశాలు ఉంటాయని వైద్యులు తెలుపుతున్నారు. డంపింగ్ యార్డ్ పొగతో చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితిపి దాపురించిందని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న అనంతగిరి కొండలతో ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుంది. డంపింగ్ యార్డ్ పొగ రావడంతో వికారాబాద్ లో నివసించడానికి ప్రజలు భయపడుతున్నారు.

**వాకింగ్ చేయలేకపోతున్న ప్రజలు**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్, శ్రీ అనంతపద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్ లలో నిత్యం వందలాదిమంది ప్రజలు వాకింగ్ చేస్తూ ఉంటారు. ఉదయం డంపింగ్ యార్డ్ పొగ బ్లాక్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలను, ఎస్ ఏ పి గ్రౌండ్ పరిసర ప్రాంతాలను అలుముకుంటున్నాయి. దీంతో వాకింగ్ చేయడానికి ఇబ్బందిగా ఉందని వాకింగ్ చేసే వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యం బాగుండాలనే సదుద్దేశంతో ప్రతిరోజు వాకింగ్, వ్యాయామం చేస్తూ ఉంటారు. డంపింగ్ యార్డ్ పొగతో ఆరోగ్యంగా ఉండవలసిన ప్రజలు రోగాల బారిన పడవలసి వస్తుందని అంటున్నారు.

**కలెక్టర్, స్పీకర్ చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ ను తొలగించాలి**

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని వికారాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. వికారాబాద్ ప్రాంతవాసులు రోగాల బారిన పడకముందే వెంటనే చర్యలు తీసుకొని డంపింగ్ యార్డ్ ను తొలగించాలని అంటున్నారు.

# సిద్ధాంతాలను అనుసరించాలి విభిన్నవర్గాల సమన్వయశీ పార్టీ వికాసం

## బిజెపి ప్రశిక్షణలో వక్తలు






**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పార్టీ సిద్ధాంతాలను అనుస రించి సమాజంలోని విభిన్న వర్గాలతో సంబంధ బాంధ వ్యాలను ఏర్పరచుకొని వారి సమస్యలు పరిష్కారం చేయడం ద్వారా పార్టీని మరింత పటిష్టం చేయాలని పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షతన నాయకులు కార్యకర్తలు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణ సమీపంలోని చినతాడేపల్లి వివాన గార్డెన్స్ లో నిర్వహించిన ప్రశిక్షణ కార్యక్రమంలో బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు వివిధ కాలాంశాలపై మాట్లాడారు. భారతీయ జన సంఘ్ ఆవిర్భావం బిజెపి సైదాంతిక భూమిక అంశంపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రశిక్షణ విభాగం సభ్యులు కోడూరు లక్ష్మీనారాయణ సోదాహరణంగా వివరించారు. జనసంఘ్ ఏకాత్మత మానవతావాదం , గాంధీయ సోషలిజం సాంస్కృతిక జాతీయవాదం, ఆధారంగా పనిచేస్తుంది అన్నారు. జనసంఘ్,బిజెపికి ముందుగా సిద్ధాంతాలు రూపొంది తదుపరి పార్టీలు వచ్చాయ న్నారు. మిగిలిన పార్టీలు ఏర్పడిన అనంతరం సిద్ధాంతాలు వచ్చాయన్నారు . దేశ అభ్యున్నతి, ప్రజాహితం లక్ష్యంగా అన్ని వర్గాలను మమేకం చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు . ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతా లను అవగాహన చేసుకుని పని చేయాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ హితం, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ అన్నారు. కార్యకర్తలు అందరూ ప్రశిక్షణను సద్వినియోగం చేసుకొని మంచి నాయకులుగా ఎదగాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పార్టీ కార్య పద్ధతి అంశంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. బూత్, శక్తి కేంద్రాలు, గ్రామాలు, మండల స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి అన్నారు. ఈదు వర్గాలను మమేకం చేయడం ద్వారా మంచి బలమైన పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర జిల్లా కమిటీలు నిర్వహించే కార్యక్రమాలను మండల గ్రామ శక్తి కేంద్ర స్థాయిలోను నిర్వహించాలన్నారు. బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ మాట్లాడుతూ చరిత్ర– వికాసం అంశంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, శ్యామప్రసాద్ ముఖర్జీ, వాజపాయ్ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన భారతీయ జన సంఘ్, బిజెపి దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేస్తున్నాయన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ముళ్ళపూడి రేణుక కార్య విస్తరణ – బూత్ ల నిర్వహణ అంశంపై అవగాహన కల్పించా రు. సమాజంలోని విభిన్న వర్గాలను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బూత్ స్థాయి నుంచి ఓటర్ల తో మంచి సంబంధాలు ఏర్పారుచుకొని పార్టీ వికాసం కోసం సమన్వ యంతో పని చేయాలన్నారు. అందరికి కూడా సామాజిక మాధ్యమాలు అంశంపై మణిదీప్ మాట్లాడుతూ నేడు సామాజిక మాధ్యమాలు అత్యంత శక్తివంతమైన ప్రచార ఆయుధాలుగా మారాయి అన్నారు. ప్రజలకు ఎప్పటిక ప్పుడు సమాచారాన్ని చేరవేయడం ద్వారా వారిని చైతన్యవంతం చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నాయి అన్నారు. బిజెపి కార్యక్రమాలు, నరేంద్ర మోడీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు, పార్టీ కార్యక్రమాలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అందించి వారికి వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలు అందరూ సామాజిక మాధ్యమాలను వేదికగా వినియోగించి ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు ప్రజలకు అందించాలన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆర్ పుల్లాజీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై అవగాహన కల్పించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణ – ఓటర్ల జాబితాల సమగ్ర సమీక్ష కార్యకర్తల పాత్ర పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్. అధ్యక్షత వహించగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, ప్రశిక్షణ కార్యక్రమ జిల్లా ఇన్చార్జి ఈతకోట తాతాజీ , యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు గట్టిం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచిమర్తి నాగేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు క్రర్రీ ప్రభాకర్ బాలాజీ, బిజెపి గూడెం పట్టణ తొలి అధ్యక్షులు తమ్మిశెట్టి సత్యనారాయణ, ప్రశిక్షణ కార్యక్రమ ఇన్చార్జులు గట్టిశీ మాణిక్యాలరావు, నరిసే సోమేశ్వరరావు, పాటే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, యువమోర్చా అధ్యక్షులు కంచర్ల రాజా బృందం, పట్టణ ప్రధాన కార్యదర్శి పడాల కావ్య రెడ్డి, కార్యదర్శి కసిరెడ్డి నాగ దుర్గ, రామగాని సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకామహాలక్ష్మి బృందం,పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించారు.

# సంస్కృతి సాంప్రదాయాల నిలయం శాంతినికేతన్









## మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ

## మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి

**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట పట్టణం నందు ఆదివారం రాత్రి శాంతినికేతన్ విద్యాలయంలో 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్ ఈశ్వర్ మందిర అధ్యక్షులు వెంకన్న బాబు వెంకటాపూర్ ఉప సర్పంచ్ మహేందర్ ఎంకేపల్లి వార్డ్ మెంబర్ అక్షయ్ కుమార్ లు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి శ్రీ అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ సదాశివపేట శాంతినికేతన్ విద్యాలయం 28 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దునందుకు యాజమాన్యని అభినందిస్తున్నాం అదేవిధంగా విద్యార్థులకు విద్యుత్ తో పాటు అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి అని అన్నారు వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో దీటుగా బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్నాయి స్టేటస్ కోసం మాత్రమే కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు సాధారణ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదుగుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా శాంతినికేతన విద్యాలయం 49 మంది విద్యార్థులతో ప్రారంభమై అని రంగాల్లో శాంతినికేతన్ విద్యార్థులు ఉత్తమ స్థానంలో ఉన్నారు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకరించిన పుర ప్రముఖులకు మరియు పోషకులకు శాంతినికేతన్ విద్యాలయం ఎప్పుడు రుణపడి ఉంటుందని ఇకముందు పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అరవింద మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించేలా చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఇంత చక్కటి ప్రదర్శన కు కృషిచేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ పాఠశాల ఉపాధ్యాయులు పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచులద సంఘం జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి

## సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా...?.

## రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాయపోల్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని గత 30 నెలల కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కోట్ల రూపాయలు బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

# కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం

## నందిపాటి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి పి ఎస్, ఖమ్మం.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఏప్రిల్ 11న జ్యోతి భాపూలే జయంతి, ఏప్రిల్ 14న డా. బి ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు ఏప్రిల్ నెల మొత్తం నిర్వహించాలని కేవీపీస్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఏప్రిల్ 19న జిల్లా స్థాయి ఉత్సవాలు ఖమ్మం నగరంలో జరుగనున్నాయి.. ఈ ఉత్సవాలలో మీ భాగస్వామ్యం, సూచనలు సలహాలకోసం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నాము. కావునా మీరు వీలు కల్పించుకొని తప్పక హాజరవుతారని ఆశిస్తున్నాము. తేది 01.04.2026 ఉదయం 10.30గంటలకు మంచికంటి ఫంక్షన్ హాల్, ఎన్నెస్పీ క్యాంప్, ఖమ్మం.

# ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలి

## మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్,





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమసర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మరియు మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిల్లర్లు మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిననవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, మరియు జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, మెండే వెంకటేష్ చేగొమ్మ-బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు, వీరభద్రం తీగల నాగరాజు, శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గడ్డం గంగయ్య బాలిని శ్రీశైలం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వంత పనులకు మున్సిపల్ సిబ్బందిని వినియోగిస్తున్న కమిషనర్‌పై ఫిర్యాదు





విజేత చొప్పదండి : చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని స్వంత పనులకు వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నేత తాడూరి శివకృష్ణ ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం సమర్పించిన వినతిపత్రంలో మున్సిపల్ పరిధిలో ప్రజా పనులకు వినియోగించాల్సిన సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించడం వల్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సిబ్బందిని కమిషనర్ వ్యక్తిగత పనుల కోసం తరచుగా పంపుతున్నారని, దాంతో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ వాహనాలు, ట్రాక్టర్, ఆటోలను కూడా ప్రజా పనుల కంటే ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బందిని ప్రజా సేవలకు మాత్రమే వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని బిజెపి నేత తాడూరి శివకృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ అశ్విని తనాజీ ని కోరారు.

**కమిషనర్ వివరణ.**

చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ తనపై వచ్చిన ఆరోపణలపై స్పందిస్తూ ఇస్తూ తాను ఆఫీస్ పనుల నిమిత్తం కలెక్టరేట్ పనుల నిమిత్తం వచ్చారని అంతేతప్ప తాను సొంత పనులకు వాడుకోలేదని విజేత పత్రికకు ఫోనులో వివరణ ఇచ్చారు

# రోటరీ క్లబ్ వారి చేస్తున్న సేవలు అభినందనీయం. ఎంఈఓ



**విజేత,తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సహకారంతో సైకిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న శ్రీనివాసపురం, కొండాపురం, రామ్ శెట్టిపల్లి, తిరుమలపురం గ్రామాల నుండి సుమారు మూడు నుంచి ఐదు కిలోమీటర్లు రోజు విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాలకు వచ్చి చదువుకుంటున్నారని వారి యొక్క ఇబ్బందులను గ్రహించి పాఠశాలకు 15 సైకిళ్లను అందజేయడం హర్షనీయమని అన్నారు ,రాబోవు కాలంలో పాఠశాలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా 22 దేశాల్లో సేవలను అందజేస్తున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన సైకిళ్లను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. రాబోవు కాలంలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రోటరీ క్లబ్ వాళ్లను ఆదర్శంగా తీసుకొని ఆ విధంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా తయారు కావాలని అన్నారు. జిల్లా సీఎంవో పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ నుండి పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలైన అందజేస్తామని అన్నారు. రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు రోటరీ క్లబ్ ద్వారా సైకిళ్లను అందించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను చదువుకున్న రోజుల్లో పాఠశాలకు రావడానికి అనేక ఇబ్బందులు పడ్డామని, ఆ ఇబ్బందులు ఇప్పటి విద్యార్థులు పడకూడదనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ తరఫున సహాయాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రాబోవు కాలంలో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పి బాలమణి, రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు కళ్యాణ్ పంగులూరి ,గ్రామ సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, ఝాన్సీ ప్రేమానంద జూబ్లీహిల్స్ సెక్రెటరీ లక్ష్మి వీసిరెడ్డి, భువనగిరి సెక్రటరీ తవిటి వెంకటనారాయణ ,తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ,నాగరాజు కాచారం, ఉప సర్పంచ్ బాల నరసయ్య ,వార్డు సభ్యులు, ఎన్నిక అధ్యక్షుడు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి ఫాస్ట్ అధ్యక్షుడు కరిపే నర్సింగరావు, వేమూరి అశోక్ కుమార్ గౌడ్, బాలేశ్వర్ ,భాస్కరరావు , పాండరీనాథ్, దేవేంద్ర చారి, గ్రామస్తులు సింగం వెంకటేశం, సూరంపల్లి మురళి ,టి .రవి, పలుగుల మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోడగుట్ట భూమిని కాపాడాలి అక్రమ పట్టాలను రద్దు చేయాలి..

## సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి, మారపల్లి మల్లేష్‌లి



**విజేత:చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారులోని 59 సర్వే నెంబర్లు బోడగుట్ట భూమి 18 ఎకరాల 24 గంటల భూమి 2017 2018 లో అక్రమంగా ప్రభుత్వ భూమిని పట్టా చేసుకొని శ్యాంసుందర్ రెడ్డి నాది భూమి అంటూ గుట్టను ఇతరుల వ్యక్తులకు అక్రమంగా అమ్ముకొని వారి మీద పట్టా చేసి వారు నాది భూమి అంటూ ప్రైవేట్ సర్వేలతో హద్దులు ఏర్పాటు చేసుకోవడం కోసం భూమ్మీదికి పోతున్నారు అది ఒక గుట్ట సహజ సంపద ప్రజల యొక్క వనరులు అలాంటి దానిని అక్రమంగా పట్టా చేసుకున్న సదరు వ్యక్తుల యొక్క పట్టాలను రద్దుచేసి తక్షణమే చిట్యాల తాసిల్దారు జిల్లా కలెక్టర్ సర్వే నిర్వహించి ఎంత భూమి తేలుతుందో ఆ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులను డిమాండ్ ఆ గుట్ట యొక్క మట్టిని ప్రవేటు వ్యక్తులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు గుట్ట సహజ సంపద ప్రజల యొక్క ఆస్తి అట్లాంటి గుట్టలను కూడా వదలకుండా పట్టాలు చేసుకుని మాది భూమి అంటూ కొందరు వ్యక్తులు హద్దులు ఏర్పాటు చేసుకొనగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇది సేద్యం భూమి అని ఈ భూమి మాది అంటూ మాకు పట్టాలు ఉన్నాయని గ్రామస్తులను బెదిరింపులకు గురి చేస్తున్నారు తక్షణమే రెవెన్యూ సిబ్బంది ఆ భూమిని సర్వే నిర్వహించి గుట్ట భూమిలో అక్రమంగా ఆక్రమించుకుని పట్టా చేసుకున్న వ్యక్తుల యొక్క పట్టాలను రద్దుచేసి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ప్రభుత్వ రెవిన్యూ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ గ్రామ ప్రజలతో గుట్టు యొక్క భూములను సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కమిటీ నుండి సందర్శించడం జరిగింది ఆ భూమిని కాపాడకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సిద్ధమవుతానని స్థానిక సర్పంచ్ జన్నెసురేష్,కొంక హనుమంతు, వెంకట అప్పయ్య, గద్దల భద్రయ్య, గద్దల రాజు, వార్డు మెంబర్ కొర్రె సత్యం,వార్డ్ మెంబర్ జన నరసయ్య, గుర్రం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం టీజేఏసీ చైర్మన్ వేముల రాజు



**విజేత నల్లబెల్లి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని టీజేఏసీ చైర్మన్ వేముల రాజు విమర్శించారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటి అమలు జరగకపోవడం బాధాకరమని తెలిపారు.ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కాలయాపన చేస్తోందని, వారి ఓపికను పరీక్షిస్తోందని ఆయన అన్నారు. ఉద్యమకారులు ఆగ్రహిస్తే ప్రభుత్వం నిలబడలేదని హెచ్చరించారు. ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఈ విధంగా పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.అక్రమ అరెస్టులు, కేసులు ఉద్యమకారులకు కొత్తకాదని, అయినప్పటికీ ప్రభుత్వం వెంటనే కళ్లుతెరిచి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఉద్యమకారులను అరెస్టు చేస్తే తీవ్ర నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా నాయకులు నందగిరి రజినీకాంత్, ఆకుల సాంబారావు, తడక అశోక్‌లను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఉద్యమకారులందరూ ఏకతాటిపైకి వచ్చి, ఉద్యమ ఆశయాల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జెండాలు, అజెండాలు పక్కనపెట్టి ఒకే వేదికపైకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేముల రాజు, పరికి కొర్నెల్ బట్టు సాంబయ్య, మామిళ్ల చిన్న ఐలయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య, ఎనమల నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి సబ్- డివిజనల్ పోలీసు కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్





**విజేత,సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్- డివిజనల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భ కోశ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**విజేత, గణపురం:** గణపురం మండలం గర్భ కోశ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని గణపురంగ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక మాట్లాడుతూ 2011 ఫిబ్రవరి 01, ఫిబ్రవరి 01, 2012 మధ్యకాలంలో జన్మించిన వారు మాత్రమే వ్యాక్సినేషన్ వేసుకోవడానికి అర్హులని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. మొదటిరోజు పది మందికి వ్యాక్సియేషన్ వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ఎల్ హెచ్ పి సుచరిత సూపర్వైజర్ ఎస్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ మడికొండ వేణు, ఎల్టి రజిత, డీఈఓ శ్రీలత ఏఎన్ఎంలు రజిత, సుజాత స్వర్ణలత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ పిల్లలకు దుస్తుల పంపిణి



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామం లో స్థానిక రామలింగం పల్లి అంగన్వాడీ సెంటర్ లో చిన్న పిల్లలకు ఉచిత యూనిఫామ్ లను సర్పంచ్ పెంచాల శ్రీనివాస్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ల ద్వారా గర్భిణీ మహిళకు, చిన్న పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం తో పాటు కోడిగుడ్లు, మంచి మీటమిన్ ఉండే బాలామృతం లాంటి పౌషిక ఆహార పదార్థాలు అందుతాయాన్నారు.సంవత్సరశీ పిల్లల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు ఈ అంగన్వాడీ కేంద్రాలకీ తీసుకు వస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మారం సమతా శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు రమాదేవి, లక్ష్మి నర్సమ్మ తో పాటు స్థానిక గర్భిణీ మహిళలు, చిన్నపిల్లలు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ధ్యేయం

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

## రూ. 5 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు పూజలు

## శంకుస్థాపనకార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి అంజి.





**విజేత,షాద్నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్దే ధ్యేయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఫరూక్ నగర్ మండలం దూసకల్ గ్రామంలో 6వ వార్డులో స్థానిక సర్పంచ్ జ్యోతిర్మయి అంజి ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతిర్మయి అంజి, ఉప సర్పంచ్, కుమార్ వార్డ్ మెంబెర్లు మహేందర్, ఖాజా పాషా, కృష్ణ, ఐనాల రవి గ్రామ అధ్యక్షుడు నజీర్,లింగారం యాదయ్య, ఆంజనేయులు గౌడ్, లక్మయ్య, ఆర్షద్, ఫయాజ్,నయీమ్, అశోక్, కమ్మరి శివ, వెంకటేష్, సమద్, పండ్ల శ్రీను తదితరులు హాజరయ్యారు.

# లింగాల సర్పంచ్ కృష్ణకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** కల్లూరు మండలం లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ తండ్రి అజరయ్య ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెంటనే స్పందించి సర్పంచ్ కృష్ణకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా అజరయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు.

## నిరాహార దీక్షకు హాజరైన

# ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** హైదరాబాదులో జరగబోయే నిరాహార దీక్షకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత. జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పెంజర వెంకటరత్నం మాదిగ కుక్కల రాములు మాదిగ మేకల వెంకటేశ్వర్లు మాదిగ తగరం ఆదాము మాదిగ లంక నరసింహారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు రిటైనింగ్

# వాల్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఇటీవల కాలంలో రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హౌసింగ్ సొసైటీ దక్కించు కోగా ఈ ప్రాజెక్టు అనుకొని ఉన్న రిటైనింగ్ వాల్ పనులు ఈ వేసవి కాలం పూర్తి అయ్యే లోపు ముగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కన ఏర్పాటు చేసే రహదారిని మరియు డ్రైనేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేయవలసిందిగా ఈ రోజు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డా .విజయ్ కుమార్ , టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ , ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పౌరులందరూ

# తమ హక్కులను పొందాలి



**విజేత, తరిగొప్పుల :** సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని సర్పంచ్ మంచినీళ్ళ రాజు అన్నారు. మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆంధ్రయ్య అధ్యక్షతన సోమవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ఈ ఇంచార్జి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రత్న తదితరులు పాల్గొన్నారు

## వేసంగి ధాన్యానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## చేయాలి సిపిఐ నేత దండు ఆదినారాయణ



**విజేత, సత్తుపల్లి :** పండించిన వేసంగి పంట ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయడానికి ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో రైతుల కల్లాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబోసి వర్షాలు పడతాయేమో అన్న భయంతో ఆందోళనకు గురవుతున్నారని, ఈ పరిస్థితుల్లో వారు తప్పనిసరిగా ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను సరైన ధరకు కొనుగోలు చేయాలని కోరారు. అలాగే సన్న ఒడ్లుకు ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కస్తూరి నరసింహారావు, దండు రాజా, జల్లిపల్లి రమణయ్య, కస్తూరి రాంబాబు, తోట రాంబాబు, పైగా నరసింహారావు, జల్లిపల్లి సత్యనారాయణ, కొండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పొడి విత్తన సాగు ప్రారంభం



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం నియోజ కవర్గం పెంటపాడు మండలం అలంపురంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ బలోపేత మే లక్ష్యంగా 'ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్' (ముందస్తు పొడి విత్తన సాగు) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై. నూకరాజు, తాడేపల్లిగూడెం డివిజన్ ఏడీఏ, జిల్లా కోఆర్డినేటర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 30 రకాల నవధాన్యాలు, పప్పు జాతి, నూనె గింజలు మరియు కూరగాయల విత్తనాల పంపిణీ చేపట్టారు. వేసవిలో పెరిగే ఉష్ణోగ్రతల నుండి భూమిని కాపాడుతూ, నేలలో సూక్ష్మజీ వులు మరియు వానపాముల వృద్ధికి ఈ పద్ధతి ఎంతో దోహదపడుతుందని డీపీఎం నూకరాజు వివరించారు. నవధాన్యాల సాగు ద్వారా పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేత లభించ డమే కాకుండా, తక్కువ పెట్టుబడితో చీడపీడలను తట్టుకునే నాణ్యమైన దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నా రు. వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా..? అయితే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి








**సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 219 మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత.**

**మొబైలు రికవరీలో కీలకంగా వివాహరించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.**

**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సెల్ ఫోన్ బాధితులకు రికవరీ చేసిన మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత నెల రోజులుగా జిల్లా ఐటీ సెల్, సైబర్ సెల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 219 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళా" ద్వారా బాధితులకు అందజేస్తున్నామన్నారు. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ లేకుండా చిన్న లావాదేవీ కూడా జరగని పరిస్థితి, బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డు వంటి రహస్య సమాచారాన్ని మొబైల్‌లో భద్రపరుస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లను దొంగిలించి, వీక్ పాస్‌వర్డ్స్‌ను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం ఫోన్ మాత్రమే కాకుండా వ్యక్తిగత సమాచారంతో పాటు, డబ్బులు కూడా కోల్పోతున్నారని తెలిపారు. సెల్ ఫోన్ దొంగతనాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ద్వారా 17 మే 2023న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు లభిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in)లో మొబైలు బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఏ షాప్ యజమానులైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ సదా నాగారాజు ఇన్స్పెక్టర్ ఐటి సెల్, సైబర్ సెల్ సిబ్బంది భవానీ, ఇర్ఫాన్ అలీ, హరి కృష్ణ, స్నేహిత, రాజలింగం, సంతోష్, మమత, రవి, సంజీవ్, ఉదయ్, అన్నపూర్ణ, భారతి, విజయ్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజావాణికి 50 అర్జీలు

**జిల్లా కలెక్టర్**







**విజేత ,సంగారెడ్డి ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజావాణి దరఖాస్తలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బెండ్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాక పీహెచ్‌సీలో ప్రత్యేక

## ఆరోగ్య శిబిరం 216 మందికి వైద్య సేవలు





**విజేత,,పినపాక :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్యేక అధికారి తాతారావు, పినపాక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు.ఈ శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది, మహిళలు 141 మంది ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు.విభాగాల వారీగా చూస్తే ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది, పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది, జనరల్ మెడిసిన్‌లో 90 మంది, ప్రసూతి ఒ గైనకాలజీ విభాగంలో 61 మంది సేవలు పొందారు.ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పినపాక మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, వేణు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై పునరాలోచన చేయాలి




**విజేత ములుగు ;** ములుగు క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పునరాలోచన జరపాలని ములుగు జిల్లా నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ములుగు జిల్లా జేఏసీ అధ్యక్షులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 నుంచి 25 వరకు ఉన్న ప్రాథమిక హక్కులు, ముఖ్యంగా మత స్వేచ్ఛ రిలీజియన్ ఫ్రీడమ్ ప్రతి పౌరుడికి హామీ ఇస్తాయని గుర్తుచేశారు. అయితే ఇటీవల వచ్చిన తీర్పు ప్రకారం ఒక మతాన్ని స్వీకరిస్తే ప్రభుత్వ ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొనడం ఆ హక్కులకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు దేశంలో సుమారు 140 కోట్ల జనాభాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు గణనీయంగా ఉన్నారని, ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు వారి స్వేచ్ఛను పరిమితం చేసేలా ఉండకూడదని జేఏసీ నేతలు తెలిపారు ప్రజల అభివృద్ధి (అప్లిఫ్ట్మెంట్) లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే, అదే సమయంలో ఆంక్షలు విధించడం ద్వారా స్వేచ్ఛకు భంగం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి, ఈ అంశంపై సుప్రీంకోర్టు మరొకసారి సమీక్ష జరిపి, సమతుల్యమైన మరియు ప్రజాక్షేమానికి అనుకూలమైన తీర్పు ఇవ్వాలని జేఏసీ కోరింది. ఈ మేరకు క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ, ములుగు పక్షాన తమ డిమాండ్లను ప్రభుత్వానికి మరియు న్యాయవ్యవస్థకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

# వేలేరుపాడు మండలంలో భారీ అగ్నిప్రమాదం

**నాలుగు ఇళ్లు పూర్తిగా దగ్ధం**

**పొలాల్లో ఉండగా షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు**





**విజేత వేలేరుపాడు :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని చిగురుమామిడి గ్రామంలో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి నాలుగు ఇళ్లు పూర్తిగా బూడిదయ్యాయి. ఈ ఘటనలో రైతులు తమ సర్వస్వాన్ని కోల్పోయి రోడ్డున పడ్డారు. గ్రామానికి చెందిన సనుగొండ రవి, సనుగొండ వెంకటేష్, సనుగొండ సింగు బాబు, ఎక్కిల శ్రీను అనే నలుగురు రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 11:30 గంటల సమయంలో ఒక ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. వేసవి ఎండల తీవ్రతకు మంటలు క్షణాల్లో పక్కనే ఉన్న మిగతా మూడు ఇళ్లకు వ్యాపించాయి. గమనించిన గ్రామస్థులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే మంటలు ఉవ్వెత్తున ఎగసిపడటంతో ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. బాధితులు అందరూ నిరుపేద రైతులు కావడంతో, వారు కష్టపడి పండించిన పంటను అమ్ముకోగా వచ్చిన నగదు, ఇంట్లోని విలువైన వస్తువులు, ధాన్యం నిల్వలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.?పొలాల నుండి తిరిగి వచ్చిన రైతులు, తమ కళ్ల ముందే ఇళ్లు కాలి బూడిదవ్వడం చూసి తల్లడిల్లిపోయారు. దాచుకున్న సొమ్ము, నిలవనీడ అగ్నిపాలు కావడంతో ఏం చేయాలో తెలియక బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి ఆశ్రయం కల్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.

## యూత్ కాంగ్రెస్ కమిటీలో ఖాళీ ల ను భర్తీ చేయాలి

**వేజెండ్ల సాయికుమార్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు.**





**విజేత ఖమ్మం ప్రతినిధి :** గాంధీ భవన్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్. ఈ కార్యక్రమం లో అయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీలో ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయడం గురించి మాట్లాడం జరిగింది.

## మామడ మండల ప్రత్యేక

## అధికారి రాజనర్సయ్య పదవీ విరమణ..



**విజేత మామడ:** నిర్మల్ జిల్లా మత్స్యశాఖ ఏడి రాజనర్సయ్య మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వర్తించి పదవి విరమణ చేసిన సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుశీల్ రెడ్డి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ.. ప్రతీ ఉద్యోగికి చక్కని పనితీరితోనే ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ హరికృష్ణ,ఎంఈఓ వెంకట రమణ రెడ్డి, ఏపివో శివాజీ, మండల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్ కార్మికుల ధర్నా

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు
పరిష్కరించకపోతే సమ్మె తప్పదు.
రైతులకు,ప్రజలుకు, వాణిజ్య
వ్యాపార సంస్థలకు ఇబ్బంది జరిగితే పూర్తి
బాధ్యత యాజమాన్యం
ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది
ఈనెల ఏప్రిల్ 8వ తేదీన
విద్యుత్ కార్మికుల సమ్మె సురువు





**పటాన్చెరువు విజేత :** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్ఇబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయినా విద్యుత్ యాజమాన్యం ప్రభుత్వం గత సంవత్సరం నుండి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్.టు.పోల్ వర్కర్లను ఎఫ్. ఓ.సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జేూజ అధ్యక్షులు పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్మిక సంఘాలు ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపారు అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఔూజుదీ రూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2వ తేదీ గురువారం రోజు సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటావార్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే , ఏప్రిల్ 8వ తేదీ వరకు యాజమాన్యం ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసిని పిలిచి చర్చలు జరపకపోతే 8వ తేదీ బుధవారం రోజు కార్మికులమంతా సమ్మెకు వెళ్లడం జరుగుతుంది కాబట్టి పూర్తిస్థాయిలో రైతులకు, ప్రజలకు, వాణిజ్య వ్యాపార వేతలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన యాజమాన్యం ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి ఆలోచన చేసి న్యాయపరమైన హక్కులనే కార్మికులు అడగడం జరుగుతుంది కాబట్టి ఎట్టి పరిస్థితిలో యాజమాన్యం ప్రభుత్వం ఆలోచన చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వం యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు రమేష్, మురళి, అక్షయ్,శివ, సుధాకర్, నర్సింలు, సత్యనారాయణ గౌడ్, సుబ్బారెడ్డి,అనిల్, ఉమాకాంత్,సురేష్, రవీందర్,శివలీల, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా టైక్వాండో ఛాంపియన్‌షిప్ సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణకు కాంస్యం అందించిన దుద్యాల గోపాల కృష్ణయ్య






**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో జరిగిన "27వ ఆసియా టైక్వాండో ఛాంపియన్‌షిప్,9వ ఆసియా టైక్వాండో పూమ్సే ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన దూద్యల గోపాలకృష్ణయ్య అద్భుత ప్రదర్శన కనబర్చి తృతీయ స్థానం సాధించారు.

**పోటీల వివరాలు:**

రికాగ్నైజ్డ్ పూమ్సె ఇడ్‌విజువల్ అండర్ 50 ఇయర్స్ ఏజ్ గ్రూప్ నందు మొదటి స్థానం సర్వీసెస్ ప్లేయర్ రెండవ స్థానం ఎస్.ఎస్.బి ప్లేయర్ మూడవ స్థానం

**దూద్యల గోపాలకృష్ణయ్య (తెలంగాణ స్టేట్)**

రామయ్య గూడకు చెందిన గోపాల కృష్ణయ్య రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గోపాలకృష్ణయ్య, గతంలో వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మెడలిస్ట్‌గా గుర్తింపు పొందారు. కఠినమైన పోటీలో సర్వీసెస్, ఎస్.ఎస్.బి వంటి బలమైన జట్లతో తలపడి, తెలంగాణ రాష్ట్రం తరపున మూడవ స్థానంలో నిలిచి తన సత్తా చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి ప్రాతినిధ్యం వహించే క్రమంలో ఈ విజయం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తన విజయానికి సహకరించిన ఉన్నతాధికారులకు, హ్యూమన్స్ ఫిట్ టైక్వాండో అకాడమీ సభ్యులకు, తైక్వాండో అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ ఘనత పట్ల తోటి పోలీస్ అధికారులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఓసీ టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ప్రాజెక్టు లో కార్మికుల ప్రాణాలకు ముప్పా...?









రక్షణ సూత్రాలు ఎక్కడ...?
నిద్రావస్థలో ఏరియా సింగరేణి అధికారులు.
ఫోర్క్ లిఫ్ట్ మిషన్ తో చేయాల్సిన పనులు కార్మికులతో పని చేపిస్తూ వారి ప్రాణాలకు రక్షణ ఎక్కడ...?
డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ (డిడిఎంఎస్) మైనింగ్
మెకానికల్, సీఎన్ ఎండి సార్ జర దేకోజీ...!
సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి

**విజేత,, పినపాక :** మణుగూరు ఏరియా సింగరేణి ఓసి టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ఓబి కంపెనీలో పనిచేస్తున్న ప్రవేట్ కాంటాక్ట్ కార్మికులకు రక్షణ సూత్రాలు కరువైనయని మణుగూరు గ్రామ నివాసి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి మండిపడ్డారు.ఈ సందర్భంగా తాను విలేకరులతో మాట్లాడుతూ ఓసి టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ఆదివారం మొదటి షిఫ్ట్ లో 740 ఆర్ ఎల్ లో 196 నంబర్ గల స్కానియా డంపర్ లోడుతో బ్రేక్ డౌన్ అవ్వగా సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తరువాత దుర్ఘటన చోటు చేసుకుంది. ఆగిపోయిన స్కానియా డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైర్ పేలిన సంఘటనలో బీహార్ కు చెందిన టైర్ ఫిట్టర్ మహమ్మద్ సర్వరాజ్ 40 సంవత్సరాలు తీవ్రంగా గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు క్షతగ్రతుని పరీక్షించిన వైద్యులు సర్వరాజు చనిపోయినట్లుగా ధ్రువీకరించారు, సాయి లాల్ యాదవ్ 50 సంవత్సరాలు, జగదీష్ కుష్వాల్ 50 సంవత్సరాలు, మంతు కుమార్ 30 సంవత్సరాలు, మహమ్మద్ తాజ్ అన్వర్ 20 సంవత్సరాలు, గాయపడిన సాయిబులాల్ యాదవ్ను మెరుగైన వైద్యం కోసము కొత్తగూడెం తరలించారు. నాసరిక మైన చైనా టైర్లు వాడడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుని డంపర్ టైర్లు తీయడానికి ఫోర్క్ లిఫ్టర్ మిషన్ సహాయంతో ఊడదీయాల్సిన టైర్లని కార్మికులను పెట్టి తీయడం వల్ల ఈ ప్రమాదము చోటు చేసుకున్నది కనీసం సింగరేణి ఏరియా సేఫ్టీ అధికారులు, సేఫ్టీ అధికరికి రెండుసార్లు ట్రాన్స్ఫర్ అయిన బదిలీ చేయకుండా ఇక్కడ ఉంచడానికి గల కారణాలు ఏమిటి...? ఈ అధికారి మణుగూరు ఏరియాలో 20 సంవత్సరాలు పైగా పనిచేస్తూ పాదకపోయినాడు, లాంగ్ స్టాండ్ ఉంచిన అధికారులను ఎమ్మటే బదిలీ చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కార్మిక సంఘాల నేతలు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేఫ్టీ ఓర్మెన్ రూములకే అంకితమై మైన్ లో ఎలాంటి పర్యవేక్షణ చెయ్యకుండా ఆఫీసుకే అంకితమై ప్రవేట్ ఓబి కంపెనీ ఇచ్చే బహుమతులు వారి డ్యూటీలు మర్చిపోయినారు. వాహనాలకు సరైన ఫిట్నెస్ లేక నిరంతరం ఏదో ఒక ప్రదేశంలో స్కానియా డంపర్లు ఆగిపోయి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇట్టి విషయాన్ని త్వరలోనే డిప్యూటీ మైనింగ్ సేఫ్టీ డి ఎం ఎస్ హైదరాబాద్ వారికి సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఓబి కంపెనీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నట్టు తాను తెలియజేశారు.

# ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామిక అనైతిక చర్య

కప్పాటి పాండురంగా రెడ్డి
తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



**విజేత చేవెళ్ల :** తెలంగాణ ఉద్యమ నాయకులను, ఉద్యమకారులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం, గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ అప్రజాస్వామిక,అనైతిక చర్య అని ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు తెల్లవారుజామునే ఉద్యమకారుల ఇళ్లకు వెళ్లి, వారిని భయాందోళనకు గురిచేస్తూ ముందస్తు అరెస్టులు చేయడం, గృహ నిర్బంధం చేయడం దేనికి సంకేతం మీరు చెబుతున్న ప్రజా పాలన అంటే ఇదేనా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు. ప్రజల గొంతుకను నొక్కడం ద్వారా పాలన సాగించాలనుకోవడం భ్రమ అని ఆయన హితవు పలికారు.

**హామీల విస్మరణపై ఆగ్రహం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని అరెస్టులు చేయడం ప్రభుత్వ అసమర్థతను సూచిస్తుందని విమర్శించారు. అమరవీరుల ఆత్మ బలిదానాల వల్ల, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాల వల్ల సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలోనే నేడు ముఖ్యమంత్రి, మంత్రులు పదవులను అనుభవిస్తున్నారని, ఒక్క సారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏరాటు అయిన తర్వాత నాడు,నేడు ఉద్యమకారుల భుజాల మీద ఎక్కి పదవులు పొందిన వారు, అదే ఉద్యమకారులను అరెస్టులు చేయించడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వ పెద్దలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పాండురంగా రెడ్డి కోరారు. ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీస్తే భవిష్యత్తులో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డెడ్‌లైన్

రంగయ్య చెరువు కాలువల పనులు పూర్తి చేయక రైతులను
ఇబ్బందులు పెట్టుతున్నారని ఆరోపణ



**విజేత నల్లబెల్లి :** రంగయ్య చెరువు ప్రాజెక్టుకు సంబంధించిన కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రంగయ్య చెరువు కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు ఆందోళన చేపట్టగా, బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మాట్లాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గోదావరి జలాలను నర్సంపేట నియోజకవర్గానికి తరలించి, సుమారు 3.5 టీఎంసీ నీటిని రంగయ్య చెరువుకు అందించే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. సుమారు 87 శాతం పనులు పూర్తయినప్పటికీ మిగిలిన పనులను పూర్తి చేయకుండా రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల 68 గ్రామాలకు చెందిన సుమారు 32,500 ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు పనుల కోసం ఇప్పటికే 40 కోట్ల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు.కాలువల నిర్మాణం, మరమ్మతులపై అధికారుల సమీక్షలు నిర్వహించకపోవడం రైతులకు నష్టం కలిగిస్తున్నదని విమర్శించారు. నేషనల్ హైవే 365కు సంబంధించిన అనుమతులు కూడా ఇప్పటివరకు పొందలేకపోయారని తెలిపారు. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి నెలరోజుల గడువు ఇస్తున్నామని, ఈలోపు పనులు పూర్తి చేయకపోతే రైతుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. వెంటనే కాలువల పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. సారంగపాణి మాజీ ఎంపీపీతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుకపల్లి రమేష్




**విజేత, గణపురం :** ఇటీవల అంబేద్కర్ సంఘం పిలుపుమేరకు ప్రతి నెల 30న గ్రామ గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని విన్నవించడం జరిగింది. అప్పయ్యపల్లి గ్రామ సర్పంచి అయినాఎలుక పెల్లి రమేష్ ఆధ్వర్యంలో కులాలకు, మతాలకు భేదం లేకుండా గ్రామ పెద్దలు నాయకులు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాల సమక్షంలో గ్రామంలో జరుగుతున్న ప్రజా సమస్యలు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పేదవారు ఎదుర్కొంటున్న సమస్యలు అందరి సమక్షంలో చర్చించుకోవడం జరిగింది . అందరి సూచనలు సలహాల మేరకు పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల జరుపుకొని గ్రామంలో ఉండే సమస్యలు పరిష్కరించుకొనుట కొరకై కృషి చేయాలని వారు సభలో విన్నవించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనపర్తి వినయ్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు బుల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి ,యాదవ్ సంఘం మండల అధ్యక్షులు దోమల రాజయ్య,కొప్పుల దేవేందర్, వార్డు సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్,భూకబ్జాలపై చర్చకు సిద్ధమా కాటా శ్రీనివాస్ గౌడ్






**విజేత పటాన్చెరువు :** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై చర్చ జరిగినప్పుడు వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పుగా పేర్కొనడం సరైంది కాదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నిజాయితీగా ఉంటే మధుసూదన్ రెడ్డి వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాల్సిందిపోయి అవినీతి పరులకు మద్దతుగా మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికీ గతంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2023లో 38 క్రషర్ల ద్వారా అక్రమంగా మైనింగ్ జరిగినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ?380 కోట్ల అక్రమ మైనింగ్‌ను చిన్న విషయంగా చూపించడం సరికాదని వ్యాఖ్యానించారు. ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో ?90 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని, ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ వ్యవహారాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతులకు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి 117 మంది రైతుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని కూడా ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని, 2014తో పోలిస్తే ఎమ్మెల్యే ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, సిట్ ఏర్పాటు చేయాలని కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కామారెడ్డి గూడ లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం ఇందిరమ్మ ఇండ్లు. తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తయినవారు గృహప్రవేశం చేసిన వారిలో మార్క మంజుల యాదయ్య, మౌలానా రజియా బేగం గృహప్రవేశం చేసినారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడ సర్పంచ్ శంకరమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి రాజశేఖర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, మండల సోషల్ మీడియా సామల కరుణాకర్ రెడ్డి, రిక్కల గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ , పెంటన్న, గ్రామ సెక్రెటరీ శిల్ప, దుర్గయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామంలో అభివృద్ధి పనులకు భూమి పూజ



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని ధర్మారం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ స్రవంతి వెంకటేష్ ,ఉప సర్పంచ్ లావణ్య ఆంజనేయులు గ్రామస్తులతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు పరిష్కరిస్తామన్నారు. గ్రామ పాలక వర్గం తో కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల రాజు,సెక్రటరీ నర్సింగరావు,జుర్రు రవి,కనకరాజు,మహేందర్,నరేష్, మధు,పెంటయ్య,రాజు, శ్రీశైలం,బుజ్జయా,పెద్ద బాలయ్య, కిష్టయ్య,గంగమ్మ,యాదగిరి, మల్లేశం పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 02వ తేదీన గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్న గ్రామ సభలు, మున్సిపాలిటీలలో నిర్వహించనున్న వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి అనంతరం అధికారులకు పలు అంశాలపై కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ముందస్తుగానే గ్రామ/వార్డు సభల వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 7.30 నుండి 10.30 గంటల లోపు సభలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన



కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా గ్రామ/వార్డు సభల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఇదిలాఉండగా, పదవ తరగతి పరీక్షా కేంద్రాలను



క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లకు కలెక్టర్ సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాఫీగా జరిగేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో
# యాదవ ప్రతినిధు లకు అభినందన, సన్మాన మహోత్సవం



కూరాకుల నాగభూషణం మాజీ డిసిసిబి చైర్మన్

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం మధుర నగర్ గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఖమ్మం జిల్లాలోనే యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు మరియు మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ లకు తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణ యాదవ్ పాల్గొని మాట్లాడారు . విజయం సాధించిన ప్రజా ప్రతినిధుఅందరికీ శుభాకాంక్షలు తెలిపారు . తమ తమ గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేసుకొని రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సంఘం జిల్లా కార్యదర్శి, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య వ్యవహరించారు . అతిథులుగా బీసీ సంఘం నేతలు ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్, గుండాల(ఆర్జెసి) కృష్ణ , గౌడ



సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్ , ఆర్క హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ బిశం వెంకటేశం యాదవ్ , తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, మహిళా జిల్లా కార్యదర్శి ముక్కాల కమల యాదవ్ ,జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి. మలీదు హైమావతి , మాజీ ఎంపీపీ బండి సత్యం , యాదవ సంఘం ప్రముఖులు చావలి నాగరాజు యాదవ్, చిత్తూరు శ్రీనివాసరావు యాదవ్ , ఆలా ప్రసాద్ యాదవ్ , ఎరగోర్ల రామారావు యాదవ్ , చావలి రామరాజు యాదవ్ , ఎర్రబోయిన గోవింద రావు యాదవ్ , పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ , మాయర గంగయ్య యాదవ్ , పెరుగు వెంకటరమణ యాదవ్ , సర్పంచులు బట్ట అంజన్ బాబు, ఖమ్మంపాడు , దూదిపాల రాంబాబు (సత్తుపల్లి కౌన్సిలర్) , సింగాల



బిక్షం యాదవ్ , దొంగల తిరుపతిరావు యాదవ్ , పోడేటి లింగరాజు యాదవ్ చింతలచెరువు కోటేశ్వరరావు, పెద్ద బీరెల్లి,తెల్లబోయిన నాగేశ్వరరావు, (ఆలపాడు)బట్టు నరసింహారావు,తోటకూర వీరబాబు, జవ్వాజి నాగరాజు, ధనియాకుల వీరస్వామి, యాదాల నాగేశ్వరరావు,అమరబోయిన వీరబాబు, పోతురాజు పురుషోత్తం, మీగడ కన్నయ్య, దాసరి వెంకన్న, బత్తుల వీరస్వామి(చేగుమ్మ సర్పంచ్), బుర్ర కృష్ణ (తురకగూడెం సర్పంచ్), రాసాల మోహన్ రావు, ఆవుల నరసింహారావు, బసవపురం సర్పంచ్, లోయ ఉపేందర్, నరసింహపురం సర్పంచ్ ,దొడ్డ వీరబాబు, ఉప సర్పంచ్, జవ్వాజి అశ్విని తాటిపూడి సర్పంచ్ , కొరివి రాంబాబు ముసలమడుగు వైస్ సర్పంచ్ , ఓపెన్ బోయిన అచ్చయ్య పాతర్లపాడు సర్పంచ్, చిన్ని కృష్ణయ్య మర్లపాడు సర్పంచ్ , పరశు రాముడు లింగన్నపాలెం సర్పంచ్ , గోరంట్ల శ్రీదేవి వైరా కౌన్సిలర్ , రాచబంటి బలరామయ్య వైరా కౌన్సిలర్ , వాకదాని శ్రీనివాసరావు ఉపసర్పంచ్ , గుమ్మ స్వరూప ఉపసర్పంచ్, సిహెచ్ నరసింహారావుఉపసర్పంచ్,తదితర యాదవ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

# బాధితులకు తక్షణ సహాయం అందించాలి

డయల్ 100/112 సిబ్బందికి మేలకువలు నేర్పించిన పోలీస్ కమిషనర్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డయల్ 100/112 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవడంలో సమయ పాలన పాటించాలని, బాధితులకు తక్షణ సహాయం అందించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డయల్ 100/112 వ్యవస్థ పనితీరును మెరుగుపరిచేందుకు, అందులో ఎదురవుతున్న లోపాలను అధిగమించేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన సాంకేతిక నిపుణుల ద్వారా కమిషనరేట్ పరిధిలో ని ఎస్.ఐ లకు సీఐ లకు, డయల్ 100 /112 సిబ్బందికి సోమవారం శిక్షణ ఇప్పించారు. కాల్స్ స్వీకరించడంలో లేదా సమాచారాన్ని క్షేత్రస్థాయి సిబ్బందికి చేరవేయడంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేసే




బాధితులతో ఫోన్ రిసీవ్ చేసుకునే సిబ్బంది ఓపికగా, మర్యాదగా వ్యవహరించాలని, వారి నుండి పూర్తి వివరాలను సేకరించాలని కమిషనర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బందికి, గస్తీ వాహనాల మధ్య సమన్వయాన్ని పెంచడం ద్వారా నేరాలను అదుపు



చేయవచ్చని సూచించారు. డయల్ 100/112 కాల్స్ స్థితిగతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) బి.బస్వా రెడ్డి, హైదరాబాద్ నుండి వచ్చిన చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రాజీవ్ కృష్ణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరీష్ కృష్ణ, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సి టి సి, ఎసిపిలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్ బి ఇన్స్ పెక్టర్ అంజయ్య, సిఐలు, ఎస్సైలు, పోలీస్ స్టేషన్ రైటర్స్ డయల్ 100/112 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తవ్వకాలే ప్రమాదానికి కారణం బాధ్యులపై
# కఠిన చర్యలు తీసుకోవాలి ఆధార్ పార్టీ కంటే కేశవ గౌడ్ డిమాండ్







అధికారుల నిర్లక్ష్యంతో ముగిసిన రెండు పసి ప్రాణాలు

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

అనుమతుల్లేకుండా మట్టి తవ్వకాలతో ప్రమాదకర గుంతలు

నీటితో నిండిన గుంతల్లో ఈతకు వెళ్లి ఇద్దరు బాలుర మృతి

టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలపై అధికారుల నిర్లక్ష్యం

మట్టి మాఫియా ఆగడాలపై స్థానికుల ఆగ్రహం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతి పరిధి లో క్వారీ గుంతలో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మృతి చెందిన బాలుర కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఈ సంఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గ్రామాల సమీపంలో అక్రమంగా క్వారీలకు అనుమతులు ఇవ్వడం వల్లే చిన్నారుల ప్రాణాలు బలైపోతున్నాయని ఆరోపించారు. ఈ క్వారీలకు అనుమతులు ఇచ్చిన బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, మృతుల కుటుంబాలకు రూ.2 కోట్లు ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా సింగరేణి ప్రభావిత భూముల్లో 20 నుంచి 30 అడుగుల లోతులో గుంతలు తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ గుంతల్లో నిల్వ ఉన్న నీటిలో ఈతకు వెళ్లిన ఇద్దరు 12 ఏళ్ల బాలురు మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. భారీ టిప్పర్లు, ట్రాక్టర్లు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మట్టి మాఫియా అక్రమాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ నాయకులు తుంగ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నది వంతెన పై నుండి దూకి బలవన్మరణం



**విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడెబల్లూర్ గ్రామ వాసునగర్ కి చెందిన ముదునూరి సుబ్రహ్మణ్యం వయస్సు 47 సంవత్సరాలు, పాల వ్యాపారం చేసే వ్యక్తి, తెల్లవారుజామున జామున కృష్ణ బ్రిడ్జిపై నుంచి పడి తలకు బలమైన గాయమై మృతి చెందాడు అని మృతుడి భార్య ముదునూరి సంధ్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్ఐ ఎస్ఎం నవీద్ తెలిపారు

# అర్షనపల్లి ధర్మారావుపల్లిలో
# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**విజేత నల్లబెల్లి :** మండలం అర్షనపల్లి ధర్మారావుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నిధులు మంజూరవడంతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పనులను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, సర్పంచులు సిద్ధ సంతోష్, ముస్కు పోషాలు, పొదిల వసంత, శోభన్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇంద్రారెడ్డి, డాగాల కృష్ణ, వీఎఫీ అధ్యక్షుడు శ్రీనివాస్, మనోహర్, పోగుల కుమారస్వామి, దూలపల్లి రవీందర్ రావు, తిప్పని లింగమూర్తి, రంగాపురం అధ్యక్షుడు రమేష్, రాకేష్, శ్రీను, రాజయ్య, రవి, రాజు, కుమారస్వామి, శివకుమార్, రవీందర్, సారయ్య, రాజ్, పోశాలు, రాము, మల్లయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వేసవి కాలంలో పరిశ్రమలలో
# అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక

జిల్లాలో పటిష్టంగా అమలు కావాలి.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**విజేత, మాసాయిపేట :** వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు ను పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. జిల్లాస్థాయి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. వేసవి కాలంలో పరిశ్రమలు ఎటువంటి అగ్నిప్రమాదాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కర్మాగార శాఖ అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో అమలు కావాలని మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కర్మగారా అధికారులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా
# రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి ఎన్నిక



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కోర్టులో బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం (అడ్వకేట్స్ అసోసియేషన్) నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు డి.రవీందర్ రెడ్డి అధ్యక్షునిగా ఎన్నికైయారు. సోమవారం నిర్వహించిన ఎన్నికలలో తన ప్రత్యర్థి కె.అరుణ్ కుమార్ పై 54 ఓట్ల మెజారిటీతో గెలుపొందినారు. మొత్తం 72 ఓట్లకు గాను 58 ఓట్లు పోలేయినాయి, అరుణ్ కుమార్ 2 ఓట్లు రాగా, రవీందర్ రెడ్డికి 56 ఓట్లు వచ్చినాయి. ఈ ఎన్నికలలో మిగిలిన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు వారిలో ఉపాధ్యక్షులుగా ఆకల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బాకారం శ్రీనాథ్ రెడ్డి, సెక్రెటరీ దాసరి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి పి.స్వాతి, ఆటలు, సాంస్కృతి కార్యదర్శిగా పొట్టి గణేష్, లైబ్రరీ సెక్రెటరీ పల్లె ధనుంజయ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కుమారి కావ్యకృతి, కె.ప్రవీణ్ ఎన్నికైనారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాలు అంజన్ రెడ్డి అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కె.మల్లేష్ వ్యవహరించారని ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ తెలియజేశారు.

# ప్రజావాణికి 106 ఫిర్యాదులు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏ.సీ.పీ మస్తాన్ అలీలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామయంపేటను నియోజకవర్గంగా ప్రకటించాలి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత
### మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య

**విజేత,రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి తెలిపారు. రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ సాధన కోసం బారి ర్యాలీ నిర్వహించారు. రామాయంపేట నిజాంపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. మెదక్ చౌరస్తాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రామయంపేట నియోజకవర్గం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ రజని కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956 నుండి 2009 సంవత్సరం వరకు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామాయంపేట పునర్విభజనలో నియోజకవర్గంలో కోల్పోయి అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిన ఘనత రామాయంపేటకు ఉందని, అలాంటి రామాయంపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో రామాయంపేట నియోజకవర్గం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, దాకి శ్యామల, బైరంస్వప్న, పుట్టి సందీప్, రవి నాయక్, నిజాంపేట రామయంపేట మండలానికి చెందిన అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## రేపటినుండి మూడు నెలలరేషన్ బియ్యం ఒకేసారి

### తహసిల్దార్ నవీన్ కుమార్



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం రేషన్ లబ్దిదారులకు ఈసారి మూడు నెలల బియ్యం ఒకేసారి అంద నున్నాయి అని చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు,ఏప్రిల్ 1 నుంచి మండలంలోని 35చౌక ధరల దుకా ణాల్లో సన్న బియ్యం పంపిణీ కి యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్రప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలల రేషన్ను ఒకేసారి ఏప్రిల్లో ఇవ్వనున్నట్లు తెలిపారు . ప్రతి నెల నెల బియ్యం పంపిణీ చేస్తుండగా, ఈ సారి మాత్రం మూడు నెలలకు సంబంధించి బియ్యాన్ని రేషన్ దుకాణాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చౌక ధరల దుకాణాలకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు రేషన్ దుకా ణాలో సాధారణంగా 1వ తేదీ నుంచి 15 వరకుపంపిణి చేస్తారు. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇస్తుండటంతో ఏప్రిల్ నెలాఖరు వరకు రేషన్ దుకాణాలు అందుబాటులో ఉంటున్నట్లు మండలప్రజలు అందరు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## శాంతి భద్రతలు పరిరక్షిస్తు ముందుకు సాగడమే పోలీసుల లక్ష్యం

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీపీ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకుని పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ ప్రజావాణి లో భాగంగా ఫిర్యాదుదారుల నుండి 17 ఫిర్యాదులను సీపీ స్వీకరించారు.

## ప్రశాంతంగా సోషియల్ పరీక్ష




**విజేత రామసముద్రం :** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ సోషియల్ పరీక్ష సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రాలను జిల్లా స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థులను తనిఖీ చేశారు.ఎం ఈ ఓ 2ఆంజనేయులు తో అధికారులు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, లత,మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగు తున్నాయి.జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు ఏపీ మోడల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, కస్తూరిబాగాంధీ ప్రిన్సిపాల్ మస్తాన్ భీ పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు ఏర్పాట్లు చేశారు.

## పంచాయతీ అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం





**విజేత రామసముద్రం :** రామసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో లతీఫ్ ఖాన్ పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా, వీధిలైట్లు నిర్వహణను పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని,సహజ వనరులను సంరక్షించి ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నారు.చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.

## శెట్లూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు

### గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ విట్టల్ రావు



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని శెట్లూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ కళోజి విట్టల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో మురుగు కాలువలు, మంచి నీటి సదుపాయం, సిసి రోడ్లు, ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానన్నారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో గ్రామాలు అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎస్ పరీక్ష నిర్వహణ 32 మంది విద్యార్థుల హాజరు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగాజ్ నగర్ మండలంలోని కోసిని, రాస్పెల్లి, ఆరిగూడ పాఠశాలల్లో మూడవ తరగతి విద్యార్థులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఆధ్వర్యంలో ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్) పరీక్ష నిర్వహించారు. కోసినిలో 8, రాస్పెల్లిలో 6, ఆరిగూడలో 18 మందితో మొత్తం 32 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేస్తామని ఎంఈఓ వాసాల ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్రం ప్రమీల, బడుగు సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**విజేత నిజాంసాగర్ :** కేరళ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా ఈరోజు అడూర్ నియోజకవర్గానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ కి హెలిప్యాడ్ దగ్గర స్వాగతం పలికిన అడూర్ నియోజకవర్గ ఏఐసీసీ పరిశీలకులు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

## వంజిరి సమస్యలపై కలెక్టర్కు విన్నపం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలంలోని వంజిరి గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీరు, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విజయవంతమైన ఉచిత కంటి శిబిరం






**విజేత: పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది మండల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు తో పాటు గ్రామ ప్రజలు కొందరు కూడా ఈ ఉచిత శిబిరానికి హాజరై తమ కంటి పరీక్షలు నిర్ణయించుకున్నారు ఈ శిబిరంలో కంటి చూపు పరీక్షలు కంటి నరముల పరీక్ష లోహిత పరీక్షలు కళ్ళజోడు పరీక్ష పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు గ్లకోమా రెడ్డిన పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హెల్త్ హెల్త్ కార్డు ద్వారా మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాదులో చికిత్సలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు డాక్టర్లచే సమగ్ర పరీక్ష కంటి సమరము కుల పరీక్ష నిర్వహించిన అనంతరం గ్లోకోమా డయాబెటిక్ రేటు ఓవతి కార్నియా లోపాల నిర్ధారణకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉద్యోగ ఆరోగ్య పరిరక్షణ పథకం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా శస్త్ర చికిత్సలు చేయబడుతాయని ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు కంటి డాక్టర్లు దీప్తిసింగ్ రమణ నవీన్ కుమార్ వేణుగోపాల్ తో పాటు మండల ఉద్యోగ ఉపాధ్యాయ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి ఆదరణ కార్యదర్శి మోహన్ కోశాధికారి దశరథ్ ఎస్ నారాయణ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



**విజేత, ఇబ్రహీంపట్నం :-** విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది. సోమవారం ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్స్ వి.శ్రీనివాస్, ఎ.సుభాష్, ఎం.దుర్గయ్య, బి.శివ యాదవ్, రాష్ట్ర ఆర్టిసన్స్ జేఏసీ నాయకులు కావలి వెంకటేష్, కె.శివ కుమార్ రెడ్డి, పి.రాజు, ఎం.ప్రవీణ్, ఆర్టిజియన్స్, మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట తై బజార్ వేలంపాట నాలుగు లక్షల పదిహేను వేలు!

### వేలం పాటలో తై బజార్ దక్కించుకున్న వంజరి శ్యామ్!!





**విజేత, శివంపేట :** మండల కేంద్రమైన శివంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన తై బజార్ టెండర్ వేలంపాట సోమవారం శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది. శివంపేట మండల ఎం పి ఓ తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో వేలంపాట కొనసాగింది. 2026-27 సంవత్సరానికి సంబంధించిన తైబజార్ టెండర్ వేలంను శివంపేట గ్రామానికి చెందిన వంజరి శ్యామ్ 4 లక్షల 15 వేలకు వేలం పాటలో తె బజార్ ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంజరి శ్యామ్ మాట్లాడుతూ వేలంపాటలో నాకు తె బజార్ రావడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువా తో సన్మానించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. 36 నెలల పీఎఫ్ బకాయిలు, 2 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా పని గంటలు తగ్గించాలని, గత సమ్మెలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నాయకులు కోరారు.

## జోరుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు





**విజేత, కంగ్టి :** కంగ్టి మండలంలోని చందర్ తండా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు జోరుగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సత్తయ్య స్వయంగా పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, కార్మికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం కోసం చేపట్టిన ఈ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా కార్మికుల హాజరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. హాజరు నమోదు పారదర్శకంగా జరుగుతోందో లేదో తనిఖీ చేసి, ప్రతి కార్మికుడి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ యాప్ వినియోగం వల్ల అవకతవకలు తగ్గి, కార్మికులకు సమయానికి వేతనాలు అందేలా అవుతుందని తెలిపారు. అదనంగా, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువుల శుభ్రత, కాలువల మరమ్మతులు, గ్రామ రహదారుల అభివృద్ధి వంటి పనులు గ్రామ అభివృద్ధికి కీలకమని అన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.,

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ మేడం అనుమతి తో డిగ్రీ కళాశాల విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అశోక్ అధ్యక్షత వహించగా డాక్టర్ సిహెచ్ శ్రీలత పి పి టి సి టి కౌన్సిలర్. ఎం సి హెచ్ హాస్పిటల్ బాన్సువాడ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఆకర్షణలకు ఎక్కువగా లోనవుతారని నిగ్రహం పాటించి చెడు వ్యసనాలకు బానిస లు కావద్దని సూచించారు. ముఖ్య అతిథి డా. శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆకర్షణలకు, ప్రలోభాలకు లొంగ వద్దని, సరైనా పద్ధతిలో సందర్భంనుకుల నిర్ణయాలతో సరైనా మార్గం ఎంచుకోవాలని ఎయిడ్స్ పై అవగాహన కల్పించి, సమాజం లోని ఎయిడ్స్ బాధితులు పట్ల చులకన భావం లేకుండా ఉండాలనిసూచించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్ మరియు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. వై. సంజీవ రెడ్డి, డా. ఎ. రఘునాథ్ మరియు అధ్యపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికి సొంతిల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం...

ఒకేసారి 1920 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందించడం మహోత్తర కార్యక్రమం....

భీమవరంలో టిడ్కో గృహాలకు సామూహిక గృహ ప్రవేశం .. ఎమ్మెల్యే అంజిబాబు...





**విజేత,భీమవరం ;** ప్రతి పేదవానికి సొంతిల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1920 టిడ్కో గృహాలకు సోమవారం సామూహిక గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి పేదవానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బృహత్తర గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1,920 టిడ్కో గృహాలను సామూహిక గృహప్రవేశాల ద్వారా లబ్ధిదారులకు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. పేదల జీవనోపాధిని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో రేషన్, ఎల్పిజి గ్యాస్ సరఫరా వంటి మౌలిక సేవలు నిరంతరంగా అందించబడతాయని, కాలనీ వాసులు పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు. పొడి, తడి చెత్తను వేర్వేరుగా డస్ట్ బిన్లలో వేయాలని, కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇంకా గృహాలు పొందని లబ్ధిదారులకు జూన్ జూలై నెలలలోపు గృహాలు అందజేస్తా మని హామీ ఇచ్చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న టిడ్కో గృహాలకు గృహప్రవేశాలు జరగడం ఆనందకరమన్నారు. మార్చి 2026 నాటికి 1920 ఇళ్లను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. పాలకొల్లు, తాడేపల్లిగూడెం నియోజక వర్గాలలో కూడా గృహాల పంపిణీ జరుగుతుందన్నారు. కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు రిజిస్టర్ ఏర్పాటు చేసినట్లు, అందులో నమోదు చేసిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గాంధీనగర్ 7వ వార్డు లెప్రసీ కాలనీలో పీఎంఏవై 2.0 పథకం కింద నిర్మించిన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఆర్డీవో కె ప్రవీణ్ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, లబ్ధిదారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సింగూర్ నుంచి ఘనపూర్‌కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి





**విజేత,పాపన్నపేట :** సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆయకట్టకు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామ శివారులో పంటపొలాలను పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఘనపూర్ ఆయకట్ట పరిధిలో ఎఫ్ఎం, ఎఫ్ఎన్ కాలువల ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతూ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునేవారని చెప్పారు. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్‌లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. వీరి వెంట చిత్రియాల్ సర్పంచ్ సురేష్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొత్తపల్లి జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్ మల్లేశం, శ్రీనాథ్ రావు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కోటి విలువైన హాషిష్ ఆయిల్‌తో డ్రగ్ పెడ్లర్ అరెస్ట్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం పోలీసులు, ఎస్ఓటి సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేసి రూ.1 కోటి విలువైన 9.402 కిలోల హాషిష్ ఆయిల్ ( గంజాయి నుండి తయారు చేసే మత్తు పదార్థం ) ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, మార్చి 29 సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం అందడంతో మహేశ్వరం గేట్ బస్ స్టాప్ వద్ద పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొరాబు చంటి బాబు (35)గా గుర్తించారు. విచారణలో అతను ఒడిశా రాష్ట్రం నుండి గంజాను సేకరించి, దానిని హాషిష్ ఆయిల్‌గా ప్రాసెస్ చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి తెలియని వ్యక్తులకు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అంగీకరించాడు. అతని వద్ద నుండి 10 ప్యాకెట్లలో ఉన్న 9.402 కిలోల హాషిష్ ఆయిల్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రాజా రావు (A-2), మరో తెలియని వ్యక్తి (ఏ-3) పరారీలో ఉన్నారు. నిందితుడిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే 100 లేదా 8712662664కు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభాకర్ కుటుంబానికి నేను ఉన్నాను అని మనోధైర్యం తెలిపిన ఆపద్బాంధవుడు!

బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్!!



**విజేత, శివంపేట :** బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ వాళ్ల మాతృమూర్తి,131 వ డివిజన్ వాజపేయి నగర్ నివాసి ప్రభాకర్ వాళ్ళ అమ్మ మరణించడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి, జలగం రాకేష్ ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం తెలిపి నేను ఉన్నాను అని భరోసా కల్పించి తన సొంత నిధుల నుండి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, శ్రీను,రాము, బాధిత కుటుంబ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడుగా

కటికల శ్రీహరి ముదిరాజ్





**విజేత మహేశ్వరం :** అందరి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల శ్రీహరి ముదిరాజ్, ఉప అధ్యక్షులు.పామ్. శేఖర్ రెడ్డి ఏ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వాళవోజ్, సుభాష్,.జెనిగే మహేష్ యాదవ్,కోశాధికారి ఎర్రవాపు రత్నం యూత్ అధ్యక్షులు జెనిగే శేఖర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వాళవోజ్. యోగి,యూత్ ఉప అధ్యక్షులు రాజమౌని. కొండల్,బీసీ సెల్ అధ్యక్షులు సంపంగి. చిన్న రాజు,బీసీ సెల్ ఉప అధ్యక్షులు జెనిగే. కృష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఏడ్ల. సురేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు భయగాళ్ల దర్శన్ ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జంగీర్ మహిళా అధ్యక్షురాలు సబితా రైతు అధ్యక్షులు మెది రెడ్డి రంగారెడ్డిసోషల్ మీడియో ఏనుగు. కరుణాకర్,అడ్డెకర్. శ్రీకాంత్, జంగయ్య. రమేష్, మాజీ. ఉప సర్పంచ్ గోవర్ధన్. మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పార్టీలు ముందుకు తీసుకెళ్తారని ఆయన అన్నారు. నన్ను గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన రైతులకు సబ్సిడీపై మినీ ట్రాక్టర్లు, చాపల వలల పంపిణీ



**విజేత పోలవరం :** గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం ఐటీడీఏలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీపై మినీ ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గిరిజనులకు సబ్సిడీపై చాపల వలలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాల వినియోగం ద్వారా దిగుబడులు పెరుగుతాయని, గిరిజన రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పీవో రాములు నాయక్, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, అగ్రికల్చర్ ఏవోలు, కూటమి నాయకులు సోంబాబు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణతో పాటు ఇతర కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మించినా ప్రయోజనం లేదు...

రోడ్డుపైనే మురుగు నీరు

45 లక్షల ప్రజాధనం వృధా ?

స్పందించని అధికార యంత్రాంగం





**విజేత దేవరపల్లి :** దేవరపల్లి గ్రామ లో హైస్కూల్ రోడ్డులో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సరిగా పనిచేయకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, స్థానికులు రాకపోకలు సాగిస్తుండగా రోడ్డుపై నిలిచిపోయిన మురుగు నీటితో నడవడానికే ఇబ్బందిగా మారిందని వారు చెబుతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు పెరిగే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పన్నులు వసూలు చేయడంలో చూపే శ్రద్ధ పారిశుధ్య నిర్వహణలో చూపడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పంచాయతీకి ఈ సమస్య కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వేసవిని దృష్టిలో ఉంచుకొని బోరు మోటర్ ను ప్రారంభించిన సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్!!



**విజేత, శివంపేట :** మండల కేంద్రమైన శివంపేటలోని మొదటి వార్డులో వేసవిని దృష్టిలో బోరు మోటర్ ను శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి వార్డులో బోరు వేయిస్తామని ఎన్నికల్లో చెప్పడం జరిగిందని అందులో భాగంగా బోర్ వేయడం జరిగిందని వేసవిని దృష్టిలో ఉంచుకొని బోరు మోటర్ బోరు బావిలో దించడం జరిగిందని అన్నారు. శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులతో బోరును వేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశం, వార్డు సభ్యులు మెయ్యడు ముత్యాలు, రెడ్డిపల్లి అశోక్, షేర్ పల్లి నరేష్, శ్రీనివాస్ గౌడ్, కోవూరు యాదగిరి, కొడకంచి గణేష్ గౌడ్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దొడ్ల అశోక్, ముదగల రాజు, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, దొడ్ల శంకరయ్య, ముదగల వెంకటేశం, రాజి పేట శేఖర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలు రైతులతో మమేకం...

చిన అమిరం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం ;** పాడి పంటలు అనేది ఎప్పటి నుండో రైతులతో మమేక మైనదని, పశువులకు సమయానికి వైద్య పరీక్షలు చేయించి మేలు పొందాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో భీమవరం వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి ప్రారంభించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రైతుకి వ్యవసాయంతో పాటు పాడి ఉంటేనే తగినంత ఆర్థిక అభివృద్ధి ఉంటుందని, ప్రతి ఇంటి ముందు ఆవు, గేదె ఏదో ఒకటి పెంచుకో వాలని సూచించారు. ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు పశుపోషణ ద్వారా ఆర్థికంగా బలపడాలని సూచించారు.రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి మాట్లాడుతూ పశు వైద్య శిబిరాలను పోషకలు సద్విని యోగం చేసుకోవాలని, పశు వులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధిసాధ్యంఅవుతుందన్నారు.ఎఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, వైస్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో ఎఎంసి ఆధ్వర్యంలో పశు వైద్యం అందించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామని, గ్రామాలలో జరిగే వైద్య శిబిరాలను పశు పోష కులుసద్వినియెగంచేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు దాణాల ను అందజేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, గ్రామ మాజీ సర్పంచ్, వివిధ కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, కూటమి నాయ కులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్



**విజేత తాండూరు :** తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన బక్క, మాణిక్యప్పా వారి రామప్ప అనారోగ్యంతో కుటుంబ పెద్ద మృతి చెందడంతో పెద్దదిక్కు కోల్పోయింది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని బాధ్యత కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ సోమవారం గ్రామ పెద్దల ద్వారా అంత్యక్రియలకు వారి కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన శ్రీ బాలాజీ హాస్పిటల్ అధినేత, బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్, సంపత్ కుమార్ ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నిలిచారు. మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# కేంద్రానిది బీసీల వ్యతిరేక వైఖరి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వేముల మహేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన బీసీ వ్యతిరేక వైఖరిని వెంటనే విడనాడాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన గణనలో బీసీ కులాలను లెక్కించకపోతే దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జనగణనలో బీసీ కుటుంబాల వివరాలను నమోదు చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేకంగా సబ్ కోటా కేటాయించాలన్నారు. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి..జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లను పెంచాలని కోరారు. బీసీల సమస్యలపై పార్లమెంట్ లో కొట్లాడాల్సిన రాహుల్ గాంధీ మౌనం వహిస్తుంటే..పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలను విస్మరిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీల విషయంలో బిజెపి, కాంగ్రెస్ రెండూ ఒకే తాను ముక్కలని, రెండు పార్టీలు బీసీ వ్యతిరేక వైఖరినే ప్రదర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జన గణనలో బీసీ కులాలను లెక్కించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా బీసీ జేఏసీని ఏర్పాటు చేసి, దేశంలో రహదారుల దిగ్బంధం, రైల్ రోకో కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. అప్పటికి సర్కార్ దిగి రాకపోతే భారత్ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సికింద్రాబాద్‌లో ఘనంగా ఎంబీఏ గ్రాడ్యుయేషన్ వేడుకలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రాధాన్యం పెరుగుతోందని, విద్యార్థులు కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రముఖ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకర్ సుధాకర్ గాందే సూచించారు. కస్తూర్బా గాంధీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఫర్ వుమెన్ లో ఎంబీఏ 2025 బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధాకర్ గాందే మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ కొత్త అవకాశాల ఆరంభమని, మారుతున్న వ్యాపార ప్రపంచంలో ఆవిష్కరణతో పాటు నైతిక విలువలతో కూడిన నాయకత్వం అవసరమని అన్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, మహిళా పట్టభద్రులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ-కమ్-కరస్పాండెంట్ మొహమ్మద్ ఫహీముద్దీన్, జాయింట్ సెక్రటరీ జి.ఎం. రమేష్, ట్రెజరర్ డి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ డా. రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 'మౌలానా చికెన్ & మటన్ షాప్'

## ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్




**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ డివిజన్ పరిధిలోని తాండ--2లో 'మౌలానా చికెన్ మరియు మటన్ షాప్'ను మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, తాండ ప్రజలకు చుట్టూ పక్కల ప్రాంత ప్రజలకు నాణ్యమైన చికెన్ మరియు మటన్ సరసమైన ధరలకు అందించాలనీ తాజా మరియు పరిశుభ్రమైన మాంసాహారం .అమ్మడం ద్వారా కొత్త వ్యాపారం విజయవంతం అవుతుందనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్ నాయక్, అమర్ సింగ్ నాయక్, వెంకటేష్ నాయక్, హనుమంతు నాయక్, విజయ్ నాయక్, నెహ్రూ నాయక్, నరేందర్ నాయక్, మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరం తై బజార్

## 7,80,000 దక్కించుకున్న మిద్దింటి సిద్దు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామపంచాయతీ నందు ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్,మేకల సంత 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ శ్రీ మునగపాటి నవీన్, అధ్యక్షతన మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి పి శైలజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి . రవీందర్ రెడ్డి,పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మహేశ్వరం కార్యాలయము ఆవరణలో సోమవారం రోజున ఉదయం 10.30 గంటలకు వేలం పాట నిర్వహించగ ఇట్టి వేలం పాటలో శ్రీ మిద్దింటి సిద్దు తండ్రి మిద్దింటి యాదయ్య, 7,80,000/- లకు మొదటి వేలం పాటదారుగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్, మేకల సంతను కైవసం చేసుకోవడం జరిగింది. మరియు కూరగాయల మార్కెట్ ను శ్రీ ఏపూరి ప్రభాకర్ తండ్రి ఏపూరి రాములు, 2,00,000/- లకు మొదటి వేలం పాటదారుగా సొంతం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, వేలం పాటదారులు మరియు పంచాయతీ కార్యదర్శి సుజాత,పాల్గొన్నారు,

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి.!

గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంప్ ఏర్పాటు నిర్వహించారు. ఈ క్యాంప్ ఏర్పాటు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. వివిధ వివిధ రకాల స్పెషలిస్టులు రావడం జరిగిందని శివంపేట ప్రభుత్వ వైద్యాధికారి సాయి సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



**విజేత :చిగురుమామిడి :** పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,గ్రామంలోని ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి తెలిపారు.సోమవారం చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత కాలనీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్ ఐ తారా దేవితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు.దళితులను కులం పేరుతో దూషించడం,వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని,ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు .పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు.ప్రతి నెల చివరి రోజున గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం,కుల వివక్షత, అత్యాచారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.కాలనీలో తాగునీరు.రహదారులు,విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, వార్డు సభ్యులు మంద లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద కిష్టయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,జిపిఓ గడ్డం అంజయ్య,ఉపాధ్యాయులు ముద్రకోల మురళి,హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి...



**విజేత , తరిగొప్పుల :** వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శెట్టే కొండయ్య (60) ఆదివారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లి మద్యాహ్నం సమయంలో క్షవురం చేసుకునేందుకు గాను కాలినడకన తరిగొప్పులకు వెళ్లాడు క్షవురం చేసుకున్న అనంతరం కొండయ్య తన గ్రామానికి కాలినడకనే తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో అలసిపోయన కొండయ్య రోడ్డుప్రక్కనే ఉన్న ఓ చెట్టు క్రింద సేద తీరేందుకు వెళ్లి ఉన్నపలంగా అక్కడిక్కడే మృతి చెం చాడు. ఎవరూ గమనించకపోవడంతో కుటుంబ సభ్యులు కొండయ్య కోసం ఆదివారం రాత్రి బంధువుల ఇండ్లలో వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. సోమవారం ఉదయం మండల కేంద్రానికి చెందిన కొంద యువరులు రోడ్డు ప్రక్కన కొండయ్య మృతి చెందడం గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై శ్రీదేవి కొండయ్య మృతదేహానికి పం చనామ నిర్వహించి పోస్టుమారం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాదితుడికి బార్య కనుక లక్ష్మి, ఓ కుమారుడు నరేష్ ఉన్నాడు .

## ఘనంగా కోదండరామస్వామి పల్లకి సేవలు.!!



**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో శ్రీ కోదండరామస్వామి పల్లకి సేవలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. భక్తులతో రామ రామ అంటూ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. పల్లకి సేవలో భక్తులు మహిళా మణులు శ్రీరామునికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఏప్రిల్ రెండవ తేదీ గురువారం రోజున గరుడసేవ నిర్వహిస్తున్నట్లు వేద పండితులు గ్రామ పురోహితులు శాస్త్రుల వామన శర్మ మరియు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం ఆలయ పూజారి చందు ఒక ప్రకటనలో తెలిపారు.

# సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన

చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

సత్యనారాయణ రెడ్డి



**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి మాజీ సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో దిల్ సిక్ నగర్ శ్రీహిత హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నీ మరియు జాండిల్స్ సమస్యలతో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి, ఆసుపత్రికి వెళ్లి సుదర్శన్ రెడ్డిని పరామర్శించి, అక్కడున్న వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ ను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాల్ అడిగి తెలుసుకున్నారు. సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు


# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

మైనర్లు వాహనాలు నడపొద్దు

సైబర్ నేరగాలతో జాగ్రత్త ఉండాలి

ఆర్ వై ఎలవై కార్యక్రమంలో పాల్గొన్న

ఎస్ఐ శ్రీశైలం యాదవ్




**విజేత తాండూరు :** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలని మైనారులకు వానాలు ఇవ్వద్దు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త అవసరమని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. బషీరాబాద్ గర్ల్స్ హై స్కూల్లో సోమవారం ఎల్ వై ఆర్ వై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్సై మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఎస్సై పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి ఇది ప్రాణాలను రక్షించే ముఖ్యమైన సాధనమని మీ కుటుంబ సభ్యులకు ఇతరులకు తెలియజేయాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని తల్లిదండ్రులకు కూడా దీనిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఈ నేపథ్యంలో అపరిచితుల కాల్స్ సందేశాలు లింకులకు స్పందించకూడదని సూచించారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకు సమాచారం ఎవరితోని పంచుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్యా నాయక్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండ పోయి కట్టె వచ్చె డాం డాం డాం



**విజేత గోపాలపట్నం::** ట్రంప్ గోడు బలె దేబ్బేసేందురా అయ్యా,సచ్చిపోతున్నాం,ఆలు ఆలు కొట్టుకుని మనమీద పడిపోంద్రేటి ఉరుమురిమి మంగళం మీద పడ్డట్టు ఇది ఓ ఇద్దరు టిఫిన్ కొట్టు పనివారల మద్య సంభాషణ,ప్రపంచంలొ జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో మన దేశంలో గ్యాస్ కొరత కొట్టొచ్చినట్లు కనపడుతుంది, గ్యాస్ కొరతవల్ల ముఖ్యంగా హెటల్స్ చిన్న చిన్న టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది,దీంతొ గతిలేక మరొదారి లేక గ్యాస్ పొయ్యి లోంచి కట్టెలు పొయ్యి లోకి పడ్డట్టయింది హెటల్స్,చిన్న చిన్న టిఫిన్ సెంటర్లు యొక్క యజమానుల పరిస్థితి,కట్టెల ధరలు కూడా అమాంతం పెరిగిపోయిన పరిస్థితి,కొందరు ఎక్కడెక్కడ పుల్లలు ఏరుకొచ్చి హెటల్ యజమానులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు,అలాగె కమర్షియల్ గ్యాస్ సిలిండర్ అలాగే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను అసలు ధరకు రెండు మూడు రెట్లు అధికంగా అమ్ముతున్నట్లు బయట గాలి కబుర్లు చక్కర్లు కొడుతున్నాయి,అయితె విజిలెన్స్ అధికారులు దీని పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది,ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో గ్యాస్ బండ పై పలువిధాలుగా హాస్య కదనాలు చక్కర్లు కోడుతున్నాయి,ఏదైతెనేమి గ్యాస్ కొరతవల్ల ఇపుడు ఎక్కడ చూసినా ఏ సెంటర్ లొ చూసినా ఇదె టాపిక్, గ్యాస్ సరఫరా చేసే కుర్రాల్లు హోటల్ యాజమాన్యం కు వినియోగదారులకు సమాధానం చెప్పలేక సరఫరా చేయలక పిలిచినా పలకలేక పరుగులెడతున్నారు,ఇంతవరకూ నన్ను డామినేట్ చేసి నేను కనుమరుగవ్వడానికి కారణమయిన గ్యాస్ దొరక్క మరల నన్నే వరిస్తున్న హోటల్ యాజమాన్యం ను అలాగే గృహస్తులను చూసి కట్టెల పొయ్యి దర్పం వొలగబోస్తూ కణ కణా మండుతూంది, గ్యాస్ పోయి కట్టె వచ్చె డాం డాం డాం అంటూ పాడుకుంటుంది, చూద్దాం ఎన్నాల్లు పాడుకుంటుందొ.

## సింగూర్ నుంచి ఘనపూర్‌కు

# 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి

రైతులను ఆదుకోవాలి.

మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి




**విజేత. మెదక్ :** సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ రాయకట్టకు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామ శివారులో పంటపొలాలను పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఘనపూర్ ఆయకట్ట పరిధిలో ఎఫ్ఎం, ఎఫ్ఎన్ కాలువల ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతూ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునేవారని చెప్పారు. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్‌లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు వీరి వెంట చిట్రియల్ సర్పంచ్ సురేష్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొత్తపల్లి జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, బద్రి.మల్లేశం శ్రీనాథ్ రావు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తాండూరులో ఆస్తి పన్నుల వసూల వేగం

ఒకే రోజు 20 లక్షల పైగా ఆస్తి పన్నులు వసూలు

ఆస్తి పన్ను చెల్లించని పెట్రోల్ పంపు ఆవరణ లో మున్సిపల్ అధికారులు చెత్త వాహనాలు. మున్సిపల్ సిబ్బంది






**విజేత తాండూరు :** తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు చెందిన ఆస్తి పన్నులు వసూల కోసం మున్సిపల్ కమిషనర్ మధుసూదన రెడ్డి సిబ్బంది కొత్త తార హాలో వసూలు చేస్తున్నారు సోమవారం ఒకే రోజు 20 లక్షల పైగా ఆస్తి పన్నులు వసూలు చేశారు మరోవైపు హైదరాబాద్ రోడ్డు మార్గం విల్లా మూన్ చౌరస్తా సమీపంలో కొనసాగుతున్నఇలాహి ఫీలింగ్ స్టేషన్ ( పెట్రోల్ బంక్ ) ముందు ఆస్తి పన్ను చెల్లించనందుకుగాను మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్లతో నిరసన తెలియజేస్తూ ట్యాక్స్ కట్టాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్యాక్స్ కట్టకపోతే సీజ్ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు ప్రతి ఒక్కరు ఆస్తి పన్నులు చెల్లించాలని చెల్లించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు

# చిరుతో మరోమారు బాబీ సినిమా





మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి.

మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.

## ప్రకాశ్‌రాజ్‌కు మాతృవియోగం



సంతాపం ప్రకటించిన పవన్

విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) సోమవారం ఉదయం బెంగళూరులోని స్వగృహంలో కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లితో ఎంతో ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రకాశ్ రాజ్, షూటింగ్‌లతో బిజీగా ఉన్నప్పటికీ తరచూ ఆమెను పరామర్శించేవారు. మరణవార్త తెలియగానే వెంటనే బెంగళూరుకు చేరుకున్న ఆయన, కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియల ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఈ విషాద ఘటనపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 'ప్రకాశ్ రాజ్ గారి మాతృమూర్తి సువర్ణలత గారి మరణ వార్త తెలిసి తీవ్రంగా విచారించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఈ దుఃఖ సమయంలో ప్రకాశ్ రాజ్ గారికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తోవంశీ పైడిపల్లి సినిమా చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది రానున్నట్లు తెలుపుతూ ఓ ఫొటో షేర్ చేసింది. ఏప్రిల్ నుంచి దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే నటీనటుల వివరాలు పంచుకోనున్నారు. 2027లో దీన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటిస్తున్నారు. దీనితోపాటే వంశీ సినిమాను కూడా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారీస్థాయిలో దీన్ని తెరకెక్కించనున్నారు. నిజానికి సల్మాన్‌కు మంచి హిట్ పడి చాలాకాలం అయింది. మరోవైపు వంశీ కూడా చివరిగా విజయ్ హీరోగా 'వారసుడు' రూపొందించారు. అది అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. అప్పటినుంచి సల్మాన్ ప్రాజెక్ట్ పైనే వర్క్ చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇద్దరికీ కీలకంగా మారింది.



## సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.



## రూ.1,365 కోట్లు సాధించిన 'ధురంధర్ 2'..

దరుంధర్ చూసి పాఠాలు నేర్చుకోవాలన్న ఆర్జీవి

రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లును ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది. 'ధురంధర్ 2' పేలుడు ధాటికి అందరూ



## ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని




సుద్దపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేడని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? ఈ మొత్తం కథకు కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్)కు ఉన్న సంబంధం ఏంటి? అన్నది చిత్ర కథ.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com